ఫిబ్రవరి - 2025

# హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | కె.ఇ. రాజేంద్ర | 02 |
| జప్పుత్వనేహు | కొడవటికంటి | 03 |
| నా చిత్తానుసారుడు | కొడవటికంటి | 05 |
| దౌర్భాగ్యులమై ఉండకూడదు | హన్నాకృప డెస్క్ | 07 |
| ఆరోగ్యమే మహాశాపము | కె.ఇ. రాజేంద్ర | 08 |
| మధ్యకాలము | హన్నాకృప డెస్క్ | 9 |
| హన్నా (రమణ) | సాక్ష్యము | 10 |
| నీ సృష్టికర్త | హన్నాకృప డెస్క్ | 13 |
| క్రొత్తకోణాలు | అద్దంకి జాన్‌వెస్లీ | 14 |
| యెహోవా రాఫా | డా॥ సుష్మ, నెల్లూరు | 17 |
| గడ్డిపువ్వువంటి జీవితం | కె.ఇ.రాజేంద్ర | 18 |
| మీరు తీర్పు తీర్చవద్దు | హన్నాకృప డెస్క్ | 19 |
| నా కుటుంబము | స్త్రీల కొరకు | 20 |
| జాషువ | చిన్నపిల్లల పేజి | 22 |
| బైబిల్ పదవినోదం-02 | | 24 |



**సంపాదకులు :**

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర**
B.A.,B.L.,



**చందా వివరాలు :**

సంవత్సర చందా రూ. **350/-**
పోషక చందా రూ. 1500/-
జీవితచందా రూ. 5000/-


**చిరునామా :**
ఎడిటర్, హన్నాకృప
పోస్ట్‌బాక్స్ నెం. 51 , క్లౌపేట, 6వలైను
ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా
సెల్ : 9440217726


**బ్యాంకు అకౌంటు వివరాలు :**

A/c Name: **K. Emmanial Rajendra**
A/c No.: **10957294340**
Bank: SBI Main Branch, Ongole
IFSC Code : SBIN0000890




సీరియల్ నంబరు

సంపాదకీయం....

# దేవునికి అధికారం ఇవ్వాలి

హన్నాకృప పాఠకులకు ప్రభువు నామమున వందనములు.

'మనం ఈ భూమి మీదకు రావడానికి కారణం దేవుడే. తల్లి గర్భములో ప్రవేశపెట్టబడిన కంటికి కనిపించని కణము, పిండముగా మారి, అవయవాలు సంతరించుకొని పరిపూర్ణమై తొమ్మిది నెలల తర్వాత భూమి మీదకి రావడానికి కర్త, కర్మ, క్రియ దేవుడే. 'నేను పిండమునై యుండగా నీ కన్నులు నన్ను చూచెను. నియమింపబడిన దినములలో ఒకటైన కాకమునుపే నా దినములన్నియు నీ గ్రంథములో లిఖితములాయెను' (కీర్తనలు 139:16). దేవుని కృప వలన భూమిమీద పుట్టిన తర్వాతనే మనకి తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళఅనే బంధాలు ఏర్పడతాయి. మన పుట్టుకకు కారణమైన దేవునికి మన జీవితం మీద ఇచ్చే అధికారం చాలా తక్కువ. మనకు అసాధ్యమైన పరిస్థితుల్లో ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో మాత్రమే దేవున్ని ఆశ్రయించటం జరుగుతుంది. ఎక్కువగా నయంకాని జబ్బుల గురించో, బిడ్డలు లేకపోతేనో, చావుబ్రతుకుల మధ్య వుంటేనో దేవుని దగ్గరకు వస్తాము. చాలామంది అపోహ కూడా అదే, అవసరమైతే తప్ప దేవుని దగ్గరకు వెళ్ళకూడదేమో అనుకుంటారు. దేవున్ని చర్చి వరకే పరిమితం చేస్తారు. వారానికి ఒక్కరోజు చర్చికి వెళ్ళి, కళ్ళు మూసుకొని ప్రార్ధన చేసుకొని, ఆ వారంలో వాళ్ళు చేసిన పాపాలు ఒప్పుకొని, చందా వేసి రావడంతో దేవునితో వాళ్ళకున్న సంబంధం ముగుస్తుంది. మళ్ళీ వారం తర్వాత దేవుని దగ్గరకు వెళ్తారు. ఈ లోపల అనుకోని అవాంతరం ఏదైనా వస్తే తప్ప దేవుడు గుర్తుకు రాడు. అయితే మనిషి ఎలా ఉండాలని దేవుడు కోరుకుంటున్నాడు? *"కాబట్టి మీరు ఈ నా మాటలను మీ హృదయములోను మీ మనస్సులోను ఉంచుకొని వాటిని మీ చేతుల మీద సూచనలుగా కట్టుకొనవలెను. అవి మీ కన్నుల నడుమ బాసికములుగా ఉండవలెను. నీవు నీ యింట కూర్చుండునప్పుడు త్రోవను నడుచునప్పుడు పండుకొనునప్పుడు లేచునప్పుడు వాటిని గూర్చి మాటలాడుచు వాటిని మీ పిల్లలకు నేర్పి నీ యింటి ద్వారబంధముల మీదను నీ గవునుల మీదను వాటిని వ్రాయవలెను (ద్వితీయో. 11:1820).* ఈ వాక్య ప్రకారం చూస్తే మనిషి దేవుని గూర్చి ఆలోచించని సమయమే పేర్కొనలేదు. కూర్చున్నప్పుడు, నడుచునప్పుడు, పండుకొనునప్పుడు, లేచునప్పుడు వాటిని గూర్చి మాట్లాడాలి. అంటే దాని అర్థం దేవుడు ఎప్పుడూ మన హృదయంలోనే ఉండాలి అని దేవుడు కోరుకుంటున్నాడని కదా. మరి నేటి కాలంలో అది జరుగుతుందా? నిద్రలేచిన దగ్గర్నుండి మళ్ళీ నిద్రపోయే వరకు ఎంతసేపు మనం దేవుని గురించి ఆలోచిస్తున్నాము? మన సమయమంతా సెల్‌ఫోన్, టి.విలో వినోదంతోనే మన రోజు ముగుస్తుంది. దేవుని గురించి ఆలోచించే సమయమే మనకు లేనప్పుడు ఇంక మన జీవితం మీద దేవునికి అధికారం ఇవ్వగలమా? సామాన్యుల సంగతి సరే, ఈ విషయాలన్నీ సంఘస్తులకు బోధించి సంఘాన్ని నడిపించాల్సిన సంఘకాపరులుగాని, సువార్తికులు గాని అలా చేస్తున్నారా? కాబట్టి ఎప్పుడైతే మన ప్రవర్తన మీద మనం దేవునికి అధికారం ఇస్తామో, అప్పుడే దేవుడు మన పూర్తి బాధ్యత తానే తీసుకొని మనం నడిచే త్రోవలను సరాళము చేసి సరైన మార్గంలో మనల్ని నడిపిస్తాడు. నీ మీద దేవునికి అధికారం ఇవ్వడానికి నీవు సిద్ధమా?

**- కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర, ఎడిటర్**

**K. Emmanial Rajendra, SBI Main Branch, Ongole**
**A/c No. 1095729434O**

సీరియల్

33

# జప్నత్పనేహు

**(యోసేపు జీవిత చరిత్ర)**

**– కొడవటికంటి**

"ఫరో యోసేపు వైపు చూస్తూ, దేవుడు ఇదంతయు నీకు తెలియపరచెను గనుక నీవలె వివేక జ్ఞానము గలవారెవరును లేరు" అని పైకి చూశాడు. తన ఎదురుగా డాబా మీద పరదాల వెనుక తన కుటుంబమంతా కూర్చొని ఉంది. "నీవు నాయింటికి అధికారివై యుండవలెను" అని ఆగి యోసేపును వదలి ఎదురుగా నిలుచని ఉన్న పానదాయకుని వరకు నడచి ప్రజల వైపు చూశాడు. పానదాయకుని ప్రక్కగా సింహాసనమునకు ఆనుకొని తన కుడిప్రక్కన ఎల్లప్పుడు తనకు దగ్గరలో నిలుచుండే రాజసంరక్షక సేనాధిపతి పోతీఫరు వైపు చూస్తూ, "నా ప్రజలందరూ నీకు విధేయులై యుందురు"అని మెట్లు ఎక్కి సింహాసనం మీద కూర్చున్నాడు. సభ అంతటిని కూర్చోమని సైగచేసాడు. యోసేపు మాత్రం నిలబడి ఉన్నాడు. ఫరో సింహాసనంలో జారగిలినట్లు కూర్చొని "సింహాసనం విషయంలో మాత్రమే నేను నీకంటే పైవాడనై యుందును" అని చుట్టూ చూసాడు. సభలో మరలా కదలిక వచ్చింది. అందరూ సంతోషంగా కనిపించారు. రాజు ముఖంలో తను సరైన నిర్ణయం తీసుకొనిన భావన కనిపిస్తుంది. మరియు ఫరో "చూడుము, ఐగుప్తు దేశమంతటి మీద నిన్ను నియమించి యున్నాను" అని చెప్పాడు. నాల్గవ రోజు ఫరో జన్మదినం. ఆ రోజున యోసేపు పదవి స్వీకరించ వలసి యున్నది. ఈ లోపల యోసేపు నిమిత్తమై ఐగుప్తు యందంతట ప్రజలు జరిగించవలసిన నాలుగు రోజుల కార్యక్రమములు ఓను యాజకుడు సభకు తెలియజేసాడు.

"రేపటి రోజున ఓను మందిరంలో పూజలో యోసేపు గారు పాల్గొంటారు. తర్వాత రోజున రాజముద్రిక స్వీకరిం చటం, వస్త్రధారణ మూడవరోజున రథారోహణం. రాజుగారి రెండవ రథంపై యోసేపు ప్రయాణం చేయటం. నాల్గవ రోజున ఫరో పుట్టిన రోజు వేడుకలు" అని చెప్పి తదుపరి సభ ముగించారు. అందరు కలలో నుండి బయటకు వచ్చిన వారివలె ఉన్నారు.

ఇప్పుడు యోసేపుకు ఎన్నో ఆలోచనలు. ఏమి చెయ్యాలి. పన్నెండు సంవత్సరాల క్రితం తనని తన అన్నలు ఇష్మాయేలీయులకు అమ్మినప్పుడు, వారు ఇనుప గొలుసు లతో బంధించినప్పుడు, ఒంటెమీద పండుకొనినప్పుడు, అటు ఇటు కదల వీలులేకుండినది. కాని ఈ క్రొత్తబాధ్యతలు అంతకంటే ఎక్కువ కట్లతో తనని బాధించుచున్నట్లుగా అనిపించింది. తన మానాన తనని వదిలివేసినట్లయితే, వారికంటే వేగంగా వెళ్ళి దూరం నుండైనా ఆసెనతుని చూడ గలిగి ఉండేవాడు. ఆసెనతు తనని చూస్తూ ఉండే ఉంటుంది. తన దగ్గరకి రాకూడదా? ఔను! పానదాయకుడేడి? ఆరోజు రెండు సంవత్సరాల క్రితం, తను చెప్పాడు. తన హృదయం లోని అడుగుభాగం చూడగలిగినది ఆసెనతు ఒక్కతేనని.

ఎనిమిది మంది బానిసలు, గృహనిర్వాహకుడు, వచ్చి యోసేపుకు ముందు నడవటానికి సిద్ధంగా ఉన్నారు. రాజు గారిని తీసుకొని వెళ్ళేవారి బృందం కూడా వచ్చింది. ఇప్పుడు ఈ పెద్ద మహల్‌వంటి ఇంట్లోకి తీసుకొని వెళ్తున్నారు. బయట నుండి చూస్తే అసలు అంతా ఇల్లులాగా కనబడటం లేదు. నడుస్తుంటే క్రింద తన నీడ కనబడుతున్నంత మెరుగు పెట్టిన రాళ్ళతో పరిచారు. చల్లని వాతావరణం. ఒక్కొక్కటి ఒక గది అనాలో, వసారా అనాలో తెలియనట్లు తలుపులేవో, కిటికీలేవో తెలియనట్లు, అసలు నీవు ఎక్కడికయినా ఒంటరిగా పోవలసిన అవసరం లేదు అవన్నీ మా పనులు అన్నట్లు, నేల ఈనినట్లు బానిసలు, వీరందరు ఏమి చేయటానికి? ఏమి చెయ్యను, అని ఆలోచించుకోవటానికి కూడా పనివారు కావాలి. తన కొరకు అప్పటికప్పుడు సిద్ధం చేయబడిన వసతులు చూసి యోసేపు ఆశ్చర్యపోయాడు.

ఫరో యొక్క ఆలోచన కూడా బానిసలతో పని వారితో మాట్లాడగలవేమో అనుకున్నాడు.

తనతో వస్తున్న బానిసలందరూ విద్యావంతులు, సుందరులే. వారిలో ఇద్దరు తనకు ఎదురుగా వచ్చి, నిలబడితే యోసేపు ఆగిపోయాడు. వారు యోసేపు పై అంగీ సున్నితంగా తీస్తుంటే మరో ఇద్దరు మరో రంగు అంగీ ధరింపజేసారు. సుగంధద్రవ్యాలు పూసేవారు, వారి పని ముగించగానే పాదరక్షలు మార్చారు. తర్వాత రాజుగారి భోజనపు గదికి తీసుకొని వెళ్ళారు. ఫరో భోజనపు బల్ల ఎంత పొడవుగా వుందో చెప్పటం కష్టం, చివర కూర్చున్న వ్యక్తి ముఖం గుర్తించ వీలులేనంత పొడుగు.

సూర్యకిరణాలను వెడల్పయిన పెద్ద గొట్టాల ద్వారా నడిపించుకొని ఈ గదికి తీసుకొని వచ్చారు. గాలిని కూడా అదే విధంగా తీసుకొని వచ్చారు. ఫరో ప్రక్కన తను, తర్వాత అక్షాపు, ఫరో వెనుక రాజదేహ సంరక్షకులు ఇద్దరు. ఫరో అవతలి ప్రక్కన ఓను యాజకుడు పోతీఫెర, తర్వాత రాజదేహ సంరక్షకుల అధిపతి పోతీఫరు. యోసేపుకు రాజదేహ సంరక్షకుల అధిపతి పోతీఫరుని చూడగానే ఎంతో ఆప్యాయత పుట్టుకొచ్చింది. అనుకోకుండానే ఆయనకు నమస్కరించబోతే, అందుకే వేచి యున్నట్లుగా అక్షాపు ఎవరికీ కనబడకుండా తన ఎడమ చేతితో వారించాడు. ఇప్పుడు ప్రపంచంలో యోసేపు ఎవరికీ నమస్కరించ కూడదు. భోజనశాలలో నమస్కరించుట వారించడమైనది. అందువలన ఎవరూ ఫరోకి కాని యోసేపుకు కాని నమస్కరించలేదు.

యోసేపు మనసు అక్షాపుతో ఎన్నో విషయాలు మాట్లాడాలని ఉవ్విళ్ళూరుతుంది. ఆ సంగతి అక్షాపుకు కూడా తెలుసు. ఈ నాలుగు రోజులు యోసేపుకు అసలు తీరిక ఉండదు. అన్నీ ప్రారంభోత్సవాలే. అయినా భోజనం చేసేటప్పుడు థేమానుకు విడుదల ఇచ్చి, తన దగ్గర పని చేసేటట్లు ఏర్పాటు చేయమని అక్షాపుకి చెప్పాడు. రెండవదిగా, గిల్గాలు నుండి వచ్చే ఇష్మాయేలీయులు ఎవరైనా ఇప్పుడు ఐగుప్తులోవుంటే, వారిలో ముఖ్యునిగా ఎవరైనా ఉంటే అతనిని తన దర్శనార్థం ఐదారు రోజులలో పిలిపించ మన్నాడు. ఓను దేవాలయంలో ఎల్లుండి తనని ఓను యాజకుని ఇంటికి వెళ్ళే ఏర్పాటు యాజకునికి కాని, మరెవరికి కాని తెలియకుండా కాకతాళీయంగా జరిగి నట్లుగా, ఏర్పాటు చేయమన్నాడు. ఈ సంగతులు అన్నీ అక్షాపుతో మాట్లాడిన తర్వాత యోసేపు హృదయం తేలికగాను, మనసు ఉల్లాసంగాను ఉంది. ఫరో ఈ విషయం గమనించాడు. అక్షాపుతో యోసేపు కొన్ని విషయాలు మాట్లాడిన సంగతి తెలుస్తుంది. కాని వాటన్నిటిలో ఒక విషయం మాటలాడేటప్పుడు యోసేపు ముఖం ఎంతో కాంతి వంతమును, ప్రకాశవంతంగాను ఉండటం గమనించాడు. అంతేకాక అక్షాపు యోసేపుకు అతిసన్నిహితమైనవాడని అర్థమయ్యింది.

**(సశేషం)**


**ఫోన్‌పే ద్వారా లేదా గూగుల్ పే ద్వారా**
**పత్రిక చందా పంపించాలంటే**
**ఈ క్రింది క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి**

Scan & Pay Using PhonePe App

Emmanial Rajendra

సీరియల్

28

# నా చిత్తానుసారుడు

(దావీదు జీవిత చరిత్ర)

– కొడవటికంటి

అహీనోయము కష్టానికి, అబీగయీలు జ్ఞానము కలసి ఒకే దారిలో పయనిస్తున్నాయి. తన అన్నలందరు తన జీవితంతో వారి జీవితాలు ముడి వేసికొని ఉన్నారు. తాను ఈ గాతు పట్టణం విడిచి ఆకీషు పరిపాలనలో ఉన్న ఆ వేరే ప్రదేశంలో నివశించి స్వతంత్రంగా జీవించే టప్పుడు తన తల్లిదండ్రులను తీసికొని రావాలి.

తన తల్లిదండ్రులను చూడ వెళ్ళినప్పుడు అమ్మ ఎంతో సంతోషించింది. అబీగయీలును చూడాలని ఎంతో తాప ప్రతయపడింది. అయితే ఆమెను వదలి వచ్చేటప్పుడు, "నాయనా అన్యుల దేశంలో ఇంకెంతకాలం జీవించాలి" అని అన్న మాట ఇప్పుడు వేధిస్తుంది.

ఇప్పుడు తాను వున్నది అన్యుల దేశమే. అమ్మోనీయు లైనా, ఫిలిష్తీయులైనా యెహోవాను ప్రార్థించేవారు కాదు కదా. అక్కడైనా ఇక్కడైనా యెహోవాను ప్రార్థించే వారు కారు కదా. అక్కడైనా ఇక్కడకైనా మందసము లేదు. పండుగలు లేవు, పస్కాలేదు.

తరువాత కొన్ని రోజులకు ఆకీషును కలసినప్పుడు ఈ విషయం ప్రస్తావించాడు. ఆకీషు దావీదు మాటలలోని యధార్థత గమనించాడు. రెండు జాతులు కలసి ఒక చోట యిమడలేరు.

"అయితే మీరు ఏ దిక్కుకు వెళ్ళగలరు" అని అడిగాడు ఆకీషు. "సిక్లగు, ఎందుకంటే అది యూదయ దేశము దక్షిణంగా సరిహద్దులో ఉన్నది. గిబియాకి అంతకంటే దూరంగా ఉంటుంది. మీకు దగ్గరలో ఒక దినప్రయాణం ఉంటుంది" అన్నాడు దావీదు.

ఆకీషు తన లేఖికుని పిలిచి సిక్లగు గ్రామమును దావీదు జనులకు నివాసముగా ఇస్తున్నట్లు వ్రాయించాడు.

సిక్లగు వచ్చిన తర్వాత అన్ని విషయాల్లో ఇబ్బంది కరంగానే ఉంది. షూరు ఎడారి ప్రాంతం. మంచినీటి సమస్య అరణ్యమునకు దూరమైనందు వలన ఆహార సమస్య.ఒకరోజు తన అనుచరులలో కొందరు ధాన్యము, వస్త్రములు, ఒంటెలు తీసుకొని వచ్చారు.

"ఇవన్నీ ఎక్కడ నుండి తెచ్చారు?" అడిగాడు దావీదు.

"దక్షిణమున ఉన్న అమాలేకీయుల దేశములో చొరబడితిమి" అన్నారు. ఔను వారు ఇశ్రాయేలీయుల శత్రువులు వారిని సమూలంగా నాశనం చేయుట దేవుని ఆజ్ఞ. తర్వాత తానే కొంతమంది అనుచరులతో అమాలేకీయుల మీద పడి వారికి సహాయంగా వచ్చిన గెషూరీయులను వధించి వారి గొఱ్ఱెలను ఎడ్లను, ఒంటెలను, వస్త్రములను దోచుకొని వచ్చాడు. ఈ దోపు సొమ్ము వచ్చిన తర్వాత తన దండులో ఆహారం కొరత లేకుండా పోయింది. అంతేకాక అమాలేకీయులను వారి స్థానిక శక్తిని హీనపరచటము ద్వారా తన దండు బలము పెంచుకోవచ్చును అని ఒక భావన.

గాతు రాజును చూడ వెళ్ళినప్పుడు, ఆయన "ఇప్పుడు మీరు దండెత్తి దేశములో పడితిరా!" అన్నాడు.

దేవుని కీర్తనలు వ్రాసి, పాడి కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయి. అసలు ఇప్పుడు దేవుని గురించిన ధ్యానము పూర్తిగా పోయింది. తన ప్రజలు, తన భార్యలు, తన కాపుదల ఇంతకు ముందు దేవుని మీద ఉన్న ధ్యాస అంతా ఇప్పుడు ఆకీషు రాజు మీద అతనిని సంతోషపెట్టడానికి చేసే ప్రయత్నాల మీద. ఒక అబద్ధం ఆడితే దానిని కప్పిపుచ్చుకోవ టానికి ఇంక రెండు అబద్ధాలు ఆడవలసి వస్తుంది. తాను చేసే ప్రతి పనిని అబద్ధాలతో అలంకరించవలసి వస్తుంది. ఒక హత్యని కప్పిపుచ్చటానికి మరెన్ని హత్యలు.

ఆకీషు అడిగిన ప్రశ్నకి వెంటనే "మేము యూదా దేశమునకును, యెరహ్మెయేలీయుల దేశమునకును, కేనీ యుల దేశమునకు దక్షిణంగా ఒక ప్రదేశంలో చొరబడి నాము" అని వెంటనే జవాబు చెప్పాడు దావీదు.

ఆకీషు చాలా సంతోషించాడు. దావీదు చెప్పిన అబద్ధమును ఆయన పూర్తిగా నమ్మాడు. తన గూఢాచారులు చెప్పిన సమాచారం గుర్తుకు వచ్చి, వెంటనే "మీరు షూరు నుండి ఐగుప్తు వెళ్ళే మార్గమున అచ్చటి ప్రయాణీకులను దోచుకున్నారని విన్నాను" అన్నాడు ఆకీషు.

"నిజమే, మేము సిక్లగు వెళ్ళిన తొలిరోజులలో నా అనుచరులు వారికి తెలియక చేసిన పొరపాటు. అయితే మీరిక ఈ విషయంలో ఎటువంటి వార్త వినరు" అన్నాడు దావీదు. అంటే ఇక దక్షిణ దేశములోని తన స్నేహితులను దావీదు దోచుకోడు అని నమ్మాడు.

అయితే దావీదు హృదయంలో వేరే ఆలోచన ఉంది. సిక్లగు రాగానే తన దండులో ఉన్న అతిక్రూరులైన వారిని ఐగుప్తు, షూరు నుండి గాతునకు వెళ్ళే మార్గములన్నిలో నిఘా ఏర్పాటుచేసి గాతునకు వర్తమానము తేగల మగవారిని కాని ఆడువారినేమి బ్రతుకనియ్యవద్దన్నాడు.

గాతు వెళ్లినప్పుడల్లా యూదాదేశంలోని ఏ ఏ పట్టణాలను, గ్రామాలను తన జనులు దోచుకున్నది కల్పించి చెప్పేవాడు. ఆకీషు అందుకు సంతోషించేవాడు.

ఈ విధంగా దావీదు యూదా దేశస్థులను దోచుకుంటే ఇశ్రాయేలీయులు దావీదును బొత్తిగా అసహ్యించుకుంటారు. గనుక అతడు ఎల్లకాలము తనకు దాసుడుగా ఉంటాడని అనుకున్నాడు ఆకీషు. ఇప్పటికి దాదాపు పదహారు నెలలుగా ఫిలిష్తీయుల దేశంలో నివసిస్తున్నాడు.

ఒకరోజు గాతురాజు ఆకీషు వద్ద నుండి కబురు వచ్చింది. యోవాబును వెంట బెట్టుకొని గాతు వెళ్ళాడు.

"ఫిలిష్తీయుల సర్ధారులమయిదుగురము ఇశ్రాయేలు దేశము మీద దండెత్తి వెళ్తున్నాము. నీవు నీ అనుచరులు మాతో కలుస్తారా? మీ వారితో మాట్లాడి చెప్పు" అన్నాడు రాజు.

"మాట్లాడేది ఏమి లేదు, నేను ఎలా చెప్తే అలా నడుచుకుంటారు. నీ దాసుడనైన నేను చేయబోవు కార్యము ఏదో అది నీవు ఇప్పుడు తెలుసుకొందువు" అని అన్నాడు దావీదు.

"అలాగైతే నిన్ను ఎన్నటికి నాకు సంరక్షకునిగా నిర్ణయింతును" అన్నాడు ఆకీషు రాజు.

"తిరిగి వచ్చేటప్పుడు నేను చేయబోవు కార్యము ఏదో అది నీవు ఇప్పుడు తెలుసుకొందువు అన్నారేమిటి?" అన్నాడు యోవాబు.

"అదే నాకు ఇంకా తెలియలేదు. మనం మన జనాంగం మీదకి ఇశ్రాయేలీయు లతో యుద్ధమునకు ఎలా వెళ్లాలి? నేను యుద్ధమునకు మీతో రాను అని ఆకీషుతో ఎలా చెప్పాలి? అసలు మనల్ని ఈ యుద్ధానికి రమ్మని రాజు ఎలా పిలిచాడు? ఈ విషయాలన్ని అయోమయముగా ఉండి అలా చెప్పాను. మరి భవిష్యత్‌లో ఎలా జరుగుతుందో. ఒకవేళ ఆకీషుతో మనం యుద్ధమునకు వెళ్ళవలసి వస్తే ఫిలిష్తీయుల దండులో చివరి భాగమున మాత్రమే ఉండాలి" అన్నాడు దావీదు.

"యోనాతాను దగ్గర్నుండి సంవత్సరం నుండి ఎలాంటి సమాచారం లేదు. ఫిలిష్తీయుల దేశములోనికి మనం వచ్చిన తర్వాత గిబియా సంగతులు తెలియటం లేదు" అన్నాడు యోవాబు.

**(సశేషం)**

## గమనిక

క్రైస్తవ కథలు, సాక్ష్యాలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. క్రైస్తవ కథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.

## సాక్ష్యాలకు ఆహ్వానము

మీ జీవితాలలో దేవుడు చేసిన మేలులను ఇతరులకు తెలియపరచుట ద్వారా దేవుని నామానికి మహిమ కలగడమే కాక వినినవారు విశ్వాసంలో బలపడుటకు మీ సాక్ష్యం ఉపయోగపడవచ్చు. కావున మీ అమూల్యమైన సాక్ష్యాలు మాతో పంచుకొనిన యెడలవాటిని సంతోషంగా పత్రికా ముఖంగా ప్రచురించుటకు మేము సిద్ధంగా ఉన్నాము. దేవుని నామ ప్రకటనలో మాతో పాటు మీరు పాలి భాగస్తులు కావాలని ఆశిస్తున్నాము.

# దౌర్భాగ్యులమై ఉండకూడదు

మన జీవితం మన సొంతం కాదు. దేవుడు మనల్ని ఏర్పరచుకొని మన ద్వారా ఆయన మహిమపరచబడటానికి మనల్ని ఈ భూమ్మీదకి పంపించాడు. దేవుడు మనల్ని ఈ భూమ్మీద పుట్టించింది ఆయన తన చిత్తాన్ని నెరవేర్చడం కోసమే తప్ప, ఈ భూమ్మీద మన కోసం మనం బ్రతుకుతూ సుఖసంతోషాలు అనుభవించటం కోసం కాదు. అయితే మనుష్యులు అది గ్రహించకుండా ఇక్కడ ఈ భూమ్మీద సంతోషకరమైన జీవితం జీవించటం కోసం వివిధమైన తంత్రాలు కల్పించుకొని నానా పాట్లు పడుతుంటారు. వాటి వలన వచ్చే కష్టాలను అధిగమించడానికి దేవున్ని ఆశ్రయిస్తున్నారే తప్ప, మనుష్యులపట్ల దేవునికున్న సంకల్పాన్ని గ్రహించి, ఆయనను ప్రేమించి మాత్రం దేవుని యొద్దకు రావటం లేదు. మనిషి తాను జీవించే ఈ జీవితంలో ఎలాంటి కష్టాలు, బాధలు, రోగాలు రాకుండా సుఖంగా ఉండాలనే స్వార్థంతోనే దేవున్ని ఆశ్రయిస్తున్నాడు. ఈ జీవితం జీవించటం కోసం, ఈ భూమ్మీద సుఖ సంతోషాలను అనుభవించటం కోసం, మన జీవితకాలంలో  మనకు ఏ కీడు జరగకుండా ఉండటం కోసం దేవున్ని నమ్ముతున్నట్లయితే మనకంటే దౌర్భాగ్యులు ఇంకెవరూ ఉండరు. ఒక మంచి ఉద్యోగం సంపాదించి, ఒక ఉన్నతమైన జీవితం జీవించాలన్న లక్ష్యం ఉన్న వారు చిన్నప్పటి నుండి కష్టపడి చదువుతారు, తోటివారు తమ జీవితాన్ని ఎంజాయ్ చేస్తుంటే లక్ష్య సాధన  కోసం కొన్ని సుఖాలని త్యాగం చేసుకుంటారు. ఉద్యోగం సంపాదిస్తే వారి జీవితం సుఖంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో కష్టాలని సంతోషంగా భరిస్తారు. వ్యాపారాలు చేసేవారు పగలనక రాత్రనక చాలా కష్టపడి డబ్బు సంపాదించి తమ భవిష్యత్తుని పూలపాన్పులా చేసుకోవడానికి అహర్నిశలు కష్టపడతారు. ఉద్యోగం చేసేవారైనా, వ్యాపారం చేసేవారైనా తమ సుఖాలని త్యాగం చేసుకోవడానికి కారణం, బంగారు భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకోవడమే. అలాగే పరలోకరాజ్యం చేరాలంటే ఈ భూమి మీద మన సుఖాలను త్యాగం చేసి పరలోక రాజ్యంలో మనం అనుభవించే సంతోషం కోసం దేవున్ని నమ్మి ఆయనయందు నిరీక్షణ ఉంచాలే తప్ప ఈ భూమి మీద సుఖంగా ఉండాలనో, మన కష్టాలు తొలగిపోవాలనో దేవున్ని ఆశ్రయించకూడదు. ఈ భూమి మీద సుఖాలు అనుభవించేవారు పరలోకరాజ్యానికి అర్హులు కాదు. లూకా 16:25లో వ్రాయబడిన ధనవంతుడు లాజరు సన్నివేశంలో నరకంలో యాతనపడుతున్న ధనవంతు నితో అబ్రాహాము మాట్లాడుతూ, “నీవు నీ జీవితకాలమందు నీకిష్టమైనట్టు సుఖము అనుభవించితివి, ఆలాగుననే లాజరు కష్టము అనుభవించెనని జ్ఞాపకము చేసికొనుము. ఇప్పుడైతే వాడు ఇక్కడ నెమ్మది పొందుచున్నాడు, నీవు యాతన పడుచున్నావు” అని చెప్పాడు. దేవుని కంటే సుఖానుభవమును ఎక్కువగా కోరుకొనే వాళ్ళే తమ ఆరోగ్యం, ఆస్తి, హోదా కాపాడుకోడానికి సహాయం కోసం దేవుని దగ్గరకు వస్తారే తప్ప, దేవున్ని హృదయపూర్వకంగా ప్రేమించి మాత్రం కాదు. చాలామంది దేవున్ని ఆశ్రయించడంలో వారికి దురుద్దేశం ఉంటుంది. స్వలాభం కోసమే దేవుడంటే అమితమైన భక్తిని ప్రదర్శిస్తుంటారు తప్ప దేవున్ని హృదయపూర్వకంగా నమ్మరు. ఇలాంటి వాళ్ళు మనం వెళ్ళే చర్చిలో కానీ, మన ఇంటి చుట్టుప్రక్కల కానీ, మన స్నేహితులు బంధువులలో కానీ కోకొల్లలుగా కనిపిస్తారు. హృదయాలను పరిశీలించే దేవునికి తెలియదా ఆయన దగ్గరకు వచ్చే వాళ్ళు ఏ ఉద్దేశ్యంతో వస్తున్నారో. కాబట్టి ఈ భూమ్మీద నుండి వెళ్ళిన తర్వాత దేవునితో కలిసి ఉండటం కోసం ఇప్పుడు ఇక్కడ మనం దేవున్ని హృదయపూర్వకంగా నమ్మాలి. అప్పుడే దేవుడు మనల్ని ఈ భూమ్మీదకి పంపించిన ఆయన సంకల్పం నెరవేరుతుంది. నీవు దేవుని దగ్గరకు వచ్చేప్పుడు ఏ ఉద్దేశ్యంతో వస్తున్నావు? ఆయనను ప్రేమించి వస్తున్నావా? ఆయన నుండి స్వలాభం ఆశించి వస్తున్నావా? ఆలోచించుకో.



# 'ఆరోగ్యమే మహాశాపము'



ఆరోగ్యమే మహాభాగ్యము కదా మరి శాపము ఎలా అవుతుందనే కదా మీ అనుమానం. "దేవుడు నరులను యథార్థవంతులనుగా పుట్టించెను గాని వారు వివిధమైన తంత్రములు కల్పించుకొని యున్నారు" (ప్రసంగి 7:29). దేవుడు మనుష్యులను యథార్థంగా పుట్టిస్తే మనుష్యులు ఎలాగైతే తమ సొంత ఆలోచనలతో ఆ యథార్థతను పోగొట్టుకున్నారో, అలాగే, దేవుడు ప్రతి మనిషికి ఆశీర్వాదంగా ఆరోగ్యాన్ని దయచేస్తే, మనుష్యులు దానిని తమకు శాపముగా మార్చుకుంటున్నారు. ఎలాగంటారా? రోగమొచ్చి మంచాన పడ్డాళ్ళు ఏ పని చేయలేరు. కుయ్యో, మొర్రో అంటూ ఎప్పుడెప్పుడు రోగం తగ్గిద్దా అని, అసలు లేని భక్తిని బలవంతంగా బయటకు తీసి, శోకండాలు పెట్టి మరీ దేవున్ని ప్రార్థిస్తుంటారు కదా! మరి ఆరోగ్యంగా ఉన్నోళ్ళు ఏం చేస్తుంటారు? కోట్లు ఎలా కూడబెట్టాలని ఆలోచిస్తుంటారు. ఏదో సాధించేదాకా మన ఆరోగ్యం మనల్ని ఊరుకోనియ్యదు. మన ఆరోగ్యం ఇంకా ఏం చేస్తుందంటే మనల్ని అస్సలు ప్రశాంతంగా కూర్చోనియ్యదు, ఎవరిని గిల్లాలా, ఎవరిని గిచ్చాలా అని ఎవరో ఒకరితో గొడవ పెట్టుకొనే దాకా మనల్ని గిల్లుతూనే ఉంటుంది. ఏదైనా గొడవ జరిగితే చాలు మన ఆరోగ్యం ఊరుకుం టుందా, 'రేయ్, రండిరా చూసుకుందా, అడ్డంగా నరికేస్తాను' అని రెచ్చిపోయేలా చేస్తుంది. అంతటితో ఊరుకుంటే అది అనారోగ్యం అనుకుంటుందేమో మరి, ఆరోగ్యాన్ని నిరూ పించుకోడానికి వెళ్ళి నాలుగు తన్ని వస్తే కాని ప్రశాంతంగా ఉండదు మన ఆరోగ్యం. మనతో గొడవ పెట్టుకోడానికి ఎవరూ ముందుకు రాకపోతే, ఆరోగ్యానికి బోర్ కొట్టి, లైఫ్ బాగా ఎంజాయ్ చెయ్యాలి అనుకొని, ఖరీదైన బట్టలు వేసుకొని, షాపింగ్ చేసి, ఏదైనా సినిమా చూసి, ఫ్రెండ్స్‌తో షికారు చేసి, ఇంటికొచ్చి టి.వి. చూసి, ఫోన్లో ఛాటింగ్ చేసుకొని, అప్పటికీ నిద్రరాకపోతే, భవిష్యత్ గురించి ఆలోచిస్తూ, ఏమైనా కుట్రలు, కుతంత్రాలు ప్లాన్ చేసుకొని ఎప్పటికోగాని నిద్రపోదు మన ఆరోగ్యం. ఇంతకు మించి మన ఆరోగ్యానికి వేరే పనేం లేదు. ఆరోగ్యానికి అనారోగ్యం చేస్తే తప్ప దేవుడు గుర్తుకురాడు. "నేడు జీవమును మరణమును, ఆశీర్వాదమును శాపమును నేను నీ యెదుటను ఉంచి, భూమ్యాకాశములను మీ మీద సాక్షులుగా పిలుచుచున్నాను... నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన వాక్యమును విని ఆయనను హత్తుకొను నట్లును జీవమును కోరుకొనుడి' (ద్వితీయో. 30:19, 20). దేవుడు మన ఎదుట ఉంచిన ఆశీర్వాదము, శాపములలో మనము ఏదో ఒకటి కోరుకోవాలి. నాకేమి వద్దుపో అని అనటానికి లేదు. దేవుని మాట విని, ఆయన ఆజ్ఞలకు లోబడి, ఆయనను ప్రేమిస్తే దేవుడు మనకు దయచేసిన ఆరోగ్యము మనకు ఆశీర్వాదముగా మారుతుంది. లేదంటే ఆ ఆరోగ్యమే మనకు శాపమై లేనిపోని రోగాలు తెచ్చుకొని, మనం కూడ బెట్టుకున్న ఆస్తింతా హరించుకుపోతుంది. మనమేం కోరు కుంటామో ఏం పాడో అని దేవునికి భయమేసి, ఒక హింట్ కూడా ఇచ్చాడు. "నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన వాక్యమును విని ఆయనను హత్తుకొనునట్లును జీవమును కోరుకొనుడి" అని. మరి మీరు ఏమి కోరుకుంటారు? జీవమును కోరుకొని ఆరోగ్యంగా ఉంటారా? శాపమును కోరుకొని రోగాల పాలవుతారా? ఛాయిస్ ఈజ్ యువర్స్. దేవుడిచ్చిన **'ఆరోగ్యమే మహాశాపము'** కాకముందే జీవమును కోరుకోండి.

**ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపవలసిన ఫోన్ నంబరు**

**9 4 4 0 2 1 7 7 2 6**

# మధ్యకాలము

ఈ థెమెత్రియస్ విజయశీలుడైన నికనార్‌ను అనుకరించి యోనాతానును ఒక నేరము విషయమై సమాధానము ఇవ్వమని పిలువబడినప్పటికీ ఈ ప్రధాన యాజకుడు ఆయన గౌరవము పొందుకొనెను. మొదటి విషయమును నిర్ధారించు కొనుటయే గాక అనేక ఆధిక్యతలు ఇవ్వబడెను. మరియు అక్రా నుండి అన్యులైన భద్రతా సైన్యమును తొలగించుటకు కూడ ప్రమాణము చేయబడెను. ఆ విధంగా యోనాతానుకు సిఫారసు చేయబడెను. అప్పుడు థెమెత్రియస్ అంతియోకస్ నివాసులు ద్వారా చంపబడు అపాయములో ఉండగా అతడు 3000 మంది పురుషులతో రాజదర్బారుకు వెళ్ళి పట్టణములోని అధిక భాగమును కాల్చి ఒక లక్షమంది ప్రజలను అగ్నితోను, కత్తితోను చంపి మిగిలిన వారిని రాజు కనికరము చొప్పున వదిలి వేసిరి. ఎప్పుడైతే ఈ యుద్ధ భీభత్సము ఆగిపోయినది తెలిసినదో ఈ కార్యములన్నిటినీ ప్రమాణాలను థెమెత్రియస్ మరిచిపోయెను. మరియు ఆ ప్రమాణములకు వ్యతిరేకముగా అతడు సైనిక చర్య ప్రకారము సామాన్యపు పనులు, శిస్తులు వారి పూర్వీకులవలె కట్టమని వత్తిడి చేసెను. కాని ఈ చర్యను రాజసభకు చెందిన రాజద్రోహియగు త్రిఫాన్ అనునతనిచే ఆపివేయబడెను. త్రిఫాన్ క్రీ.పూ. 144లో మొదట ప్రకటించి చనిపోయిన అలగ్జాండరు కుమారుడైన అంతియోకస్ అను వానిని థెమెత్రియస్‌ని ఓడించి సెల్యూషియాలో విశ్రాంతి తీసుకొనుమని బలత్కరించిన తరువాత అతనిని సిరియా సింహాసనముపై ఉంచెను. యోనాతాను అతని సొంత ఇష్టానుసారముగా క్రొత్త రాజుగా ప్రకటించుకొని తన యాజకత్వమును నిరూపించుకొనెను. అతని తమ్ముడైన సీమోను తూరు నుండి ఐగుప్తు ప్రాంతము వరకు ఉన్న సైన్యమంతటికి రాజాయెను.

యోనాతాను యొక్క తిరుగుబాటును వినినంతనే థెమెత్రియస్ అతనిని వెంటాడుటకు ప్రారంభించెను. కాని అది అతనికి నష్టం కలిగించెను. అతను రెండుసార్లు ఓడింపబడి గాజాను పోగొట్టుకొని ఫిలిష్తీయుల ప్రాంతములో ఉన్న దమస్కు నుండి యొప్పే వరకు దేశమంతటిని పోగొట్టుకొనెను.

త్రిఫాన్ ఆ ముసుగును తీయుటకు నిశ్చయించుకొనెను. కాని యోనాతాను తొలగింపబడు వరకు అటువంటి నేరము చేయుటకు ధైర్యము లేక ఒక వెయ్యిమంది సైన్యముతో టోలమియాస్ వరకు అతని సైన్యమును ఓడించుటకై వెంటాడెను. సైన్యము కత్తితో చంపబడెను. మరియు యోనాతాను బంధింపబడెను. యూదయవైపు వెళ్ళుచుండగా వంద తలాంతులను ఇచ్చినట్లయితే యోనాతానును తిరిగి ఇస్తానని మరియు నిర్బంధమునకు యివ్వవలెనని కోరెను. కాని యోనాతాను ఈ విషయమై అంగీకరించక వారి మీద తిరగ బడెను. అందువలన ఆ కరుడు యోనాతానును అతని కుమారులను కూడా చంపి సిరియా సామ్రాజ్యపు రాజుగా ఊహించుకొనెను. సీయోను క్రీ.పూ. 143 సం॥లో తన అన్న చంపబడెనని గిలాదులోని ఒస్నామాలో పాతిపెట్టబడెనని తెలిసినవాడై కొందరిని పంపి అక్కడనుండి తెప్పించి తెల్లని చలువరాతితో చేయబడిన జ్ఞాపకచిహ్నామందు "మోదీన్" లో ఉంచెను. తర్వాత అన్నస్థానములో ఇతను గవర్నరుగా ఉండి థెమెత్రియస్‌కు సేవలు అందించెను. తరువాత తోపదీసియాలో ఉన్న యూదులు కిరీటము పొందుటకు సహకరించెదమని వాగ్దనము చేయగా అధికారిగా ప్రధాన యాజకునిగా విశిష్ఠ సేవలు ప్రజలకు అందించెను.

కాని ఎలీమియాన్ పార్థియాన్ మరియు బాక్ట్రియాన్ నాయకులు మిత్రిదీయుల మీద పార్థియా రాజుమీద తిరుగు బాటు చేయుచుండగా థెమెత్రియస్ వారిని వెంటాడు సమయంలో సైమన్ తన దేశములో కోటలను నిర్మించుటకు పూనుకొనెను. అక్రా దుర్గము పడగొట్టుటయే కాక దానిని తీసుకొని ఆ దుర్గము ఉన్న పర్వతమును చదునుచేసిరి.

**(సశేషం)**

సాక్ష్యము

# హన్నా (రమణ)

1962లో నేను ప్రభువును అంగీకరించి మా తల్లి దండ్రులతో సేవలో పాల్గొంటున్నాను. గొడుగుపాలెంలో రొట్టెల బేకరి నడిపించె మూగ, చెవిటివాడైన అనంతశెట్టి పుల్లయ్యగారి భార్య ఆదెమ్మ ప్రభువుని అంగీకరించింది. అప్పుడు ఆమెకు ఆరుగురు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు. అంతా చిన్న వయసు వాళ్లే. వాళ్లింట్లో ప్రతిరోజు కుటుంబ ప్రార్థన పెట్టమని మా అమ్మ చెప్పింది. ప్రతిరోజు వాళ్లింట్లో కుటుంబ ప్రార్థన పెట్టిన తర్వాత కొంత సమయం స్కూలు పాఠాలు చెప్పేవాడిని. అలా ఒక సంవత్సరం గడిచిన తర్వాత ఆదెమ్మగారి అన్న బాలకోటిగారిని కలవటం జరిగింది. ఆయన ఒంగోలు, గోషా ఆసుపత్రి సెంటరులో కాపురం ఉంటున్నాడు. నిషేదం ఉన్న రోజుల్లో ఆయన సారాయి వ్యాపారం చేస్తుండేవాడు. ఆయన భార్య ఫాతిమాబేగం. ఆయనకు పదిమంది పిల్లలు. ఆయనను చూస్తేనే చాలా భయం వేస్తుంది. మాట కఠినంగా ఉంటుంది. బ్రహ్మంగారి భక్తుడు. ఆయనకి రోజు పూజ చేస్తుండేవాడు. బ్రహ్మంగారి నాట కాలు ఆడతాడు. దసరాకి పారువేటలో కోలాటం వేస్తాడు. పోలీసులతో మంచి సాంగత్యం కలదు. పెద్ద కుమారునికి బ్రహ్మం అని పేరు పెట్టాడు. రెండు సంవత్సరాలు గడిచిన తర్వాత ఒకరోజు ఆదెమ్మగారి ఇంటివద్ద నన్ను పట్టుకొని 'మరలా ఇక్కడ యేసుబోధ చెపితే చంపేస్తాను" అన్నాడు. 20 సంవత్సరాలు గడిచిపోయాయి. ఆదెమ్మగారు బలిజ కులస్తులు. ఆమె తన సాక్ష్యముతో తన బంధువులలో చాలనుందిని ప్రభువు వద్దకు నడిపించింది. 1994 ఆగష్టు 4వ తేదీ సాయంత్రం వలపర్ల గ్రామం నుండి ఇద్దరు సహోదరులు వచ్చి నన్ను వాళ్ల వూరిలో కూటము పెట్టటానికి ఆహ్వానించారు. కాని ఆరోజే బాలకోటి గారి ఇంటిప్రక్కన ప్రార్థన కూటమునకు పిలిచారు. ప్రార్థన ముగిసిన తర్వాత ప్రక్కఇంటి నుండి బాలకోటిగారు నన్ను పిలిచారు. ఆయనను చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. ఆయన మాట్లాడుతూ తను ప్రభువు అంగీకరించి బాప్తిస్మము తీసికొనినట్లు చెప్పాడు. ఆయన మాట్లాడుతుంటే ఆయన ముఖం ప్రకాశవంతంగా, దేవదూత ముఖంవలె నాకు తోచింది. మరలా ఉదయాన్నే వస్తాను అని చెప్పి ఇంటికి వచ్చాను. ఉదయం ఇంటివద్ద నుండి బయలుదేరుతుంటే ఒక వ్యక్తి వచ్చి బాలకోటిగారు రాత్రి నిద్రలోనే చనిపోయా రని చెప్పాడు. ఆయన నివసించే ఆ ప్రాంతం నుండి క్రైస్తవ సమాధిపెట్టె ప్రయాణం చేయటం అదే ప్రథమం. ఆయన కుమారుడు బ్రహ్మయ్య బాలకోటిగారికి క్రైస్తవ సమాధుల తోటలో మంచి సమాధి కట్టించాడు. నిత్యజీవజలములో బాలకోటిగారి సాక్ష్యం ప్రచురించాలని వారి ఇంటికి వెళ్లాను. ఆయన ఐదవ కుమార్తె హన్న (రమణ) ఇంట్లో ఉంది. ఆ అమ్మాయి యేసును తన రక్షకునిగా అంగీకరించిన తర్వాత మద్రాసులోని లెమెన్స్ ఇవాంజి లికల్ ఫెలోషిప్‌లో నాలుగు సంవత్సరాలు ఉండి ఒంగోలు వచ్చినట్లు తెలిసింది. ఆమె మాత్రమే బాలకోటిగారు ప్రభువు లోనికి ఎలా వచ్చింది చెప్పగలరు. ఆమె ఇలా చెప్పింది. "మా అమ్మ ముస్లీం. మా నాన్న బలిజ. మేము పదిమంది సంతానము. ఏడుగురు ఆడపిల్లలు, ముగ్గురు మగ పిల్లలు. మా మేనత్త ఆదెమ్మగారి సువార్త సేవలో మా రెండవ అక్క నాగమ్మ ప్రభువును మొదట అంగీకరించింది. ఆమెకు చిన్నతనం నుండి చదువుకోవాలని ఆశ. కాని వీలు కాలేదు. ఆమె కోరిక అలానే ఉండి పోయింది. మా మేనత్త ఆదెమ్మ యేసును 'నమ్ముకో, ఆయన నీకు చదువు వచ్చేటట్లు చేస్తాడు. నేను అ,ఆలు తెలియని దానను ఇప్పుడు బైబిలు చదువుతున్నాను' అని చెప్పింది. మా అక్క ప్రభువును స్వీకరించింది. ఇప్పుడు బైబిలు చదువు తుంది. నాకు పది సంవత్సరాల క్రితం శరీరములో అస్వస్థత ఏర్పడినది. శరీరమంతా నొప్పులు, నరాలు లాగుతున్నట్లు ఉండేది. మా అక్క నాగమ్మ, మా అత్త నాకొరకు ప్రార్థించారు. నేను మొదటి నుండి సాయిబాబ భక్తురాలను. యేసు మీద

కూడ విశ్వాసముండేది. సాయిబాబా గుడికి వెళ్తే ఎవరూ ఏమి అనలేదు కాని చర్చికి వెళ్తే మాత్రం మా నాన్న, అన్న కోప్పడేవారు. సాయిబాబా వలన నాకు శరీర స్వస్థత కలుగ లేదు. ఒకరోజు – యేసుప్రభువా నన్ను స్వస్థపరచు, నేను నా జీవితాంతం నన్ను నీకు సమర్పించుకుంటాను అని ప్రార్థించాను. నా శరీరం వెంటనే స్వస్థతనొందింది. అప్పటి నుండి నేను ఎవరికీ తెలియకుండా చర్చికి వెళ్ళే దానను. ఇంట్లో రేడియోలో వాక్యము పెట్టుకొని వింటే మా తండ్రిగారు విసుక్కొనేవాడు. మా ఇంట్లో ఎప్పుడూ సమాధానం ఉండేది కాదు. వండుకొన్న అన్నం తినే ప్రాప్తం కూడా లేని అసమాధానం ఉండేది. ఇంట్లో విగ్రహాలన్నీ తీసివేస్తే మా తండ్రి చాలా కోప్పడ్డాడు. 1998లో మా తండ్రిగారికి పక్షవాతము వచ్చింది. ఆయన మంచంలోనే ఉండేవాడు. మా అత్త ఆదెమ్మ వచ్చి ప్రార్థన చేసేది. ఆమె ప్రార్థన వలన కొంత ఉపశమనం పొందేవాడు. అప్పటి నుండి నేను రేడియోలో వాక్యము పెట్టేదానను. ఆయన రోజు రేడియోలో వాక్యము వినటం ద్వారా ఆయనలో విశ్వాసం పెరిగింది. తర్వాత ప్రతిరోజు నాతో బైబిలు వాక్యము చదివించుకొనే వాడు. నేను కూడా నా అనుభవాలు చెప్పేదానను. ఒక నెల రోజుల లోనే ఆయనకు సంపూర్ణ స్వస్థత కలిగింది. తర్వాత మా తల్లిగారైన ఫాతిమా బేగం కూడ ప్రభువును అంగీకరించారు. ప్రభువును అంగీకరించక ముందు మా వీధిలో ఎవరూ మమ్మల్ని గౌరవించలేదు. మా తండ్రిగారిలో మార్పుచూసి యేసులోని శక్తిని చుట్టు ప్రక్కలవారు గమనించి మమ్మల్ని ప్రేమించారు. 1993 ఏప్రిల్ నెలలో ఆయన రేడియోలో వాక్యం వింటుండగా ఒక తెల్లని వస్త్రము ధరించిన ఒక చేయి వెండిగ్లాసుతో నీళ్లు నోటి కందించింది. మేము రేడియో వింటూ మా తండ్రిగారు నిద్రపోతున్నాడు అనుకున్నాము. కాని ఆయన కళ్లు తెరచి తనకు కలిగిన దర్శనము మాతో చెప్పాడు. ఆ మరుసటి రోజు మా అత్త ఆదెమ్మ వచ్చింది. ఆరోజు శనివారం ఈస్టరు ముందు రోజు ఆయన బాప్తిస్మం తీసుకున్నాడు. 1994 ఆగష్టు 4వ తేదీన మా యింటి ప్రక్కన కుటుంబ ప్రార్థన జరిగింది. పాస్టరుగారు ఆ రాత్రి చాలాసేపు మాట్లాడాడు. అర్ధరాత్రివేళ రెండు గంటల సమయంలో మా తండ్రి లేచి కూర్చుని కొంచెంసేపు ప్రార్థన చేసుకొని నిద్రపోయాడు. మరల ఆయన లేవలేదు. యేసు ప్రభువు వద్దకు చేరాడు. మా తండ్రిగారు చనిపోయిన తర్వాత మా కుటుంబమంతా నెల్లూరు దగ్గర బుచ్చిలోని మా అన్నల వద్దకు వెళ్లాము. 1999లో జయరావుగారనే ప్రభువు బిడ్డ ద్వారా మద్రాసులో జాషువా దానియేలుగారి సహవాసంలో ఉండి తర్వాత ఒంగోలు వచ్చి సేవ చేస్తున్నాను. ఇప్పుడు మా కుటుంబములో వారంతా ప్రభువు సేవలో ఉన్నారు. మా మేనత్త ఆదెమ్మ ఒంగోలులోని క్రైస్తవ ప్రార్థన కొండ ప్రక్కన తన ఇంటి పైభాగములో ఒక మందిరము నిర్మించి ప్రతిరోజు ఉదయం ఐదు గంటలకు దేవుని వాక్యము ప్రకటిస్తున్నారు. మా బావగారైన రాజేశ్వరరావుగారు మా వీధి చివర చిన్న మందిరము నిర్మించి మాతో కలిసి సంఘము నడిపిస్తున్నాడు. నేను నా జీవితమును ప్రభువు సేవ కొరకై సమర్పించుకున్నాను. దేవుని నామమునకు ఘనత, మహిమ, ప్రభావములు కలుగును గాక! ఆమేన్.


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు–ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములుఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి... www.onlinetelugubible.net**

**www.onlinetelugubible.net**

## కొడవటికంటిగారి రచనలు

| | | |
|---|---|---|
| 1. | మడిమెను పట్టుకొనినవాడు | రూ. 40 |
| 2. | జప్పుత్పనేహు | రూ. 250 |
| 3. | అపొస్తలుడు | రూ. 250 |
| 4. | నా చిత్తానుసారుడు | రూ. 250 |
| 5. | మిక్కిలి సాత్వికుడు | రూ. 150 |
| 6. | విశ్వాసంలో ఓ మెట్టు | రూ. 60 |
| 7. | విశ్వాసంలో మరో మెట్టు | రూ. 65 |
| 8. | తోటలో పనివాడు | రూ. 20 |
| 9. | గోత్రకర్త (యాకోబు) | రూ. 50 |
| 10. | నా కుటుంబము | రూ. 25 |
| 11. | నా దూత (బాప్తిస్మమిచ్చు యోహాను) | రూ. 50 |
| 12. | నా కుమారి (రూతు) | రూ. 60 |
| 13. | నా స్నేహితుడు | రూ. 50 |
| 14. | అంత్యదినములలోని యధార్ధ ప్రవక్త | రూ. 50 |
| 15. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -1 | రూ. 65 |
| 16. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -2 | రూ. 65 |
| 17. | ప్రయాణంలో ఓ మజిలి | రూ. 65 |
| 18. | నాజరు (సమ్సోను జీవిత చరిత్ర) | రూ. 65 |
| 19. | సువార్తలలోని యేసుకథ | రూ. 75 |
| 20. | యేసుకథ రెండవ భాగం | రూ. 75 |
| 21. | యేసుకథ మూడవ భాగం | రూ. 75 |
| 22. | జీవనమంతయు | రూ. 40 |
| 23. | టాల్‌స్టాయ్ కథలు 1 భాగము | రూ. 65 |
| 24. | టాల్‌స్టాయ్ కథలు 2వ భాగము | రూ. 65 |
| 25. | ఓ చినుకునవుతా... | రూ. 30 |
| 26. | గుంట నుండి మింటికి | రూ. 50 |
| 27. | విశ్వాసము విజయము-1 | రూ. 70 |
| 28. | విశ్వాసము విజయము-2 | రూ. 70 |
| 29. | విశ్వాసము విజయము-3 | రూ. 70 |
| 30. | హదస్సా | రూ. 70 |

## సండేస్కూల్/ V.B.S. బుక్స్ & గేమ్స్

| | |
|---|---|
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-1 | రూ. 50/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-2 | రూ. 50/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-3 | రూ. 50/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-4 | రూ. 50/- |
| క్రిస్మస్ బహుమానం యాక్టివిటి బుక్ (స్టిక్కర్స్‌తో) | రూ. 80/- |
| క్రిస్మస్‌స్టోరి కలరింగ్ బుక్ (స్టిక్కర్స్‌తో) | రూ. 80/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-1 | రూ. 50/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-2 | రూ. 35/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-3 | రూ. 70/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-4 | రూ. 70/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-1 | రూ. 50/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-2 | రూ. 50/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-3 | రూ. 50/- |
| మార్గము-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 35/- |
| ఆత్మఫలము-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 35/- |
| బైబిల్‌బాలలు-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 35/- |
| ధన్యతలు-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 50/- |
| విధేయత యాక్టివిటీ బుక్ | రూ. 50/- |
| దేవునియందలి భయభక్తులు యాక్టివిటీ బుక్ | రూ. 50/- |
| ఆదాము యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| అబ్రాహాము యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| నోవహు యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| దావీదు యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| యాకోబు యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| యోసేపు యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| మోషే యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| యెహోషువ యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| సమ్సోను యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| గిద్యోను యాక్టివిటి బుక్ | రూ. 50/- |
| బిగినర్స్ యాక్టివిటి బుక్ (ఒ.టి.) | రూ. 25/- |
| బిగినర్స్ యాక్టివిటి బుక్ (యన్.టి.) | రూ. 25/- |
| సండేస్కూల్ సాంగ్స్ బుక్ | రూ. 100/- |
| సండేస్కూల్ డైరి | రూ. 75/- |
| సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-1 | రూ. 35/- |
| సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-2 | రూ. 50/- |
| సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-3 | రూ. 75/- |
| సండేస్కూల్ టీచర్స్ గైడ్ | రూ. 60/- |
| సంఘకాపరి-సండేస్కూల్ | రూ. 50/- |
| సండేస్కూల్ స్కిట్స్ | రూ. 50/- |
| సండేస్కూల్ మెమోరి వర్సెస్ బుక్ | రూ. 15/- |
| 52 బైబిల్ స్టోరీస్ | రూ. 75/- |
| సండేస్కూల్ స్టిక్కర్స్ (32 ప్యాక్) | రూ. 160/- |
| బైబిల్ ఇండెక్స్ గేమ్ | రూ. 350/- |
| బైబిల్ ఫ్యామిలి నేమ్స్ గేమ్ | రూ. 350/- |
| బైబిల్ నేమ్స్ గేమ్ | రూ. 450/- |
| బైబిల్ వర్సెస్ స్టార్ గేమ్ | రూ. 400/- |
| బైబిల్ నేమ్స్ ప్రిడిక్షన్ గేమ్ | రూ. 150/- |
| బైబిల్ క్విజ్ గేమ్ | రూ. 400/- |
| యానిమల్స్ అండ్ బర్డ్స్ ఇన్ బైబిల్ గేమ్ | రూ. 400/- |
| హెవెన్ అండ్ హెల్ మెమోరి వర్సెస్ గేమ్ | రూ. 550/- |

**బైబిల్ లిటరేచర్ మినిస్ట్రీ**

ఫోన్ : 9440217726

# నీ సృష్టికర్త

తప్పు ఒప్పులు, మంచి చెడు, న్యాయం అన్యాయం వంటి పదాలు మనం మన దైనందిన జీవితంలో వింటూనే ఉంటాం. వాటిని విశ్లేషిస్తుంటాం వాటిపై మన అభిప్రాయాలు వెలిబుచ్చుతుంటాం. దీనికి కారణం దేవుని వలన మనకు అనుగ్రహింపబడిన ఒక అంతరింద్రయము. అదే మన మనస్సాక్షి.

దేవుడు సృష్టించిన వాటిలో అత్యద్భుతమైనది మనస్సాక్షి. ఇది కేవలం మానువులకు మాత్రమే అనుగ్రహింపబడినది. దీనిని పోలిన మానవ సృష్టి లేదు. మానవ మేథస్సుకు అందనిది మనస్సాక్షి. భౌతిక ఉనికి లేకపోయినప్పటికి ప్రతి ఒక్కరు అనుభవించేది మనస్సాక్షి.

మనకు తెలియకుండానే మన లోపల ఒక కోర్ట్ నడుస్తుంది. మనలోని ఈ కోర్ట్ మనకు మాత్రమే తెలిసిన మన ఆలోచనలపై వాదప్రతివాదనలు అంటే ఇది సరియైనది, ఇది సరియైన తలంపు కాదు అని ఒక తర్జన భర్జన జరుగుతుంటది. ఈ కోర్ట్‌లో ప్రత్యేకత ఏమంటే వాది , ప్రతివాది రెండు మనమే/ మనతలంపులే. న్యాయాధికారి/జడ్జి కూడా మనం ఏర్పరచుకున్న భావజాలమే.

"అట్టి వారి మనస్సాక్షి కూడా సాక్ష్యమిచ్చుచుండగను, వారి తలంపులు ఒకదానిమీద ఒకటి తప్పు మోపుచు లేదా తప్పు లేదని చెప్పుచుండగను....." రోమా 2:15

ఇంద్రియము అంటే భౌతికంగా చూడలేని/చూడని వాటిని కూడా అనుభవించే భావనను ఉనికిలోకి తెచ్చేది. కానీ అంతరింద్రయము అంటే మంచి చెడ్డలను గూర్చిన భావనను ఆలోచనలలో ఉనికిలోకి తెచ్చేది. మంచి చెడ్డలను గూర్చిన తర్కములు జరిగిన మీదట ఒక నిర్ణయం తీసుకొనబడుతుంది.

ప్రతి మనిషి తను చేసే మంచిపనైనా, చెడ్డపనైనా ముందు అది వారి ఆలోచనలలో పుడుతుంది. ఆ తరువాతే అది ఉనికిలోకి వస్తుంది. ఆలోచన వచ్చిన వెంటనే ఆ తలంపు, దాని వాస్తవికత, పర్యవసానాలను గూర్చిన ఆలోచనల పరంపర పుడుతుంది. వీటన్నిటి నుండి పుట్టే అంతిమ నిర్ణయాన్ని మనం మనస్సాక్షి అంటుంటాం.

మనస్సాక్షి అనేది మనుష్యులకు మంచి చెడ్డలను తెలియచేసి, మంచి వైపుకు నడిపించుటకు ప్రోత్సహించు నిమిత్తం దేవుడు మనిషికి ఇచ్చిన ఆత్మీయ ధర్మశాస్త్రం వంటిది.

మనిషి అనునిత్యం, మంచి చెడులు, కరెక్ట్ రాంగ్ వంటి భావనల తర్జన భర్జనల నుండి ఒక నిర్ణయం తీసుకుంటాడు అయితే అది దేవునికి ఆమోద యోగ్యంగా ఉందా లేదా అనేది అత్యంత ప్రాధాన్యమైనది.

సమాజంలో జరుగుతున్న అనేక నేరాలకు ఘోరాలకు ఆత్మహత్యలకు కారణం మనుష్యులు తమ మనస్సాక్షి గద్దింపును లెక్కచేయక, అప్పటి వారున్న స్థితిని బట్టి నిర్ణయము తీసుకొనుటయే. మనస్సాక్షి గద్దింపు (దేవుని ప్రేర్పణను) పరిగణలోనికి తీసుకునేవారు తాత్కాలికంగా కలిగే కష్టాన్ని శ్రమను దేవుని బట్టి అనుభవించుటకు మొగ్గుచూపుతారు. వారు మాత్రమే దేవుని యొక్క సర్వశక్తిని గుర్తించ గలుగుతారు.

"మనస్సాక్షిని బట్టియు లోబడియుండుట ఆవశ్యకము"
రోమా 13:5

మనలను సరియైన దారిలో నడిపించుటకు దేవుడు మనకు అనుగ్రహించిన అతి శ్రేష్టమైన బహుమానాలైన అంతరింద్రయాలలో మనస్సాక్షి ఒకటి.

కాబట్టి మనస్సాక్షిని త్రొక్కివేయక, నిర్దోషమైన మనస్సాక్షి కలిగి (దాని గద్దింపును ఖాతరు చేయుట ద్వారా) భూమ్మీద నెమ్మదియైన జీవితాన్ని జీవిస్తూ సర్వశక్తిమంతుడైన దేవుని గుర్తించుటకు, తద్వారా ఆయనను చేరుటకు ప్రయత్నిద్దాం.

ఆధునిక దృక్పథం

క్రొత్త కోణాలు

# 11. ధన్యతలు : సమాధానకరులు - దేవుని కుమారులు

## Beatitudes

**"నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోకరాజ్యము వారిది" మత్త. 5:10**

Blessed are they which are presecuted for righteousness sake:
for theirs is the kingdom of heaven _KJV

**మన అనుదిన వేషధారణా క్రైస్తవ జీవితములో మనకు తగిలే చీవాట్లు, చెప్పుదెబ్బల్ని మనం నీతినిమిత్తం హింసగా భ్రమించి, పరలోకరాజ్యం మనదే అనుకుంటుంటాం, యేసుచెప్పిన హింసకానీ, దానికి ఇహలోకంలో కలిగే లాభంకాని అలాంటి హాస్యాస్పదమైన హింసలు, శ్రమలవలన కలగదు. నీతినిమిత్తం హింసింపబడేవారు ధన్యులు. వారి ఫలం; పరలోక వారసత్వం. ఇహలోకంలో బహుమానం లేదనే!**

నా తల్లిసంఘం–జువెట్ మెమోరియల్ బాప్టిస్టు సంఘంలో ఒక బాంబు ప్రేలింది. ఒక బెంచీ విరిగింది. కిటికీలు, తలుపులకున్న అద్దాలు పగిలిపోయాయి. ఒకరిద్దరికి గాయాలు తగిలాయి. తరతరాలుగా శాంతి సమాధాన వాతావరణంలో నివసిస్తూ హింస (persecution) కొనగోరు మాత్రంగా కూడా అనుభవించని ఈ తరం వారికి ఈ సంఘటన విద్యుద్ఘాతమయ్యింది. ఊరూ వాడలోని క్రైస్తవులంతా దద్దరిల్లారు. జరిగిన ఘాతుకాన్ని ఊరంతా దద్దరిల్లేలా గర్జించారు. నిజమే, అల్ప సంఖ్యా కులమైన క్రైస్తవులకిదొక హింసాత్మక చర్య అనే అనాలి. కనీసం, అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆదరించింది. ముఖ్య మంత్రి దర్శించాడు. పార్టీ ప్రమేయం లేకుండా అందరూ ఓదార్చారు. ప్రభుత్వం లక్ష రూపాయలు ఎక్స్–గ్రేషియా సహాయమిచ్చిందని వినికిడి. ఇంకా. ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ (ధన సహాయంతో పాటు) రావచ్చు. అప్పుడప్పుడు ఒక క్రైస్తవ నాయకుణ్ణి కర్రల్తో బాదినట్లు, కత్తుల్తో పొడిచినట్లు విన వస్తుంది. అయ్యో, అమాయక భక్తిపరుడు హింసింపబడ్డాడని అందరూ ఉస్సురుమంటారు. ఒక పాస్టరును తిట్టారని, ఆడిపోసుకొన్నారని వారి ఆవిడ బహుగా ఆరాటపడి మాకెందుకింత హింస అని వలవల కన్నీరు కారుస్తుంది.. ఇలాంటి సంధర్భాలన్నింటిలో బాదరాయణ సంబంధమున్న వారందరూ పరలోకరాజ్యం వారిదని భావిస్తుంటారు. ఆ బాంబులు పెట్టిన వారు, తిట్టిన వారు, కొట్టిన వారు, పొడిచిన వారు తప్పక నరకానికి పోతారని కూడా మెటికలు విరుస్తుంటారు. క్రైస్తవ్యంలో ఎవరు చివరకు పరలోకానికి పోతారో, ఎవరు నరకానికి పోతారో కాని, దేవుని చిత్తం ప్రతి ఒక్కరూ పరలోకానికి పోవాలనేదే. యేసు దివి నుండి భువికి వచ్చింది తన రక్తాన్ని సిలువ మీద క్రయ ధనంగా కార్చింది కూడా ఏ ఒక్కరూ పరలోకానికి పోకుండా తప్పిపోరాదనే కదా! మనం క్రొత్తకోణాల్లో (అంటే, యేసు ఉద్దేశించిన దృక్పథంలో) గత కొన్ని నెలలుగా ధ్యానిస్తున్న ధన్యతల్లో ఇది ఎనిమిదోది. యేసు మాటలు కొన్నిసార్లు బహువింతగా ఉంటాయి. పైకి చూట్టానికి చాలా సులభంగా అర్థమైనట్లుగా ఉంటాయి. తీరా సాలోచనగా చూస్తే అందున్న మర్మం బల్బులా వెలుగుతుంది! అసలు, ఏ కోణాన్నుంచి చూచినా హింసింపబడటం అనేది ఒక ధన్యత ఎలా అవుతుంది? హింసనుంచి తప్పించుకొనటం కదా అదృష్టం; ధన్యత? ఆ వరుసకొస్తే భారతదేశంలో, ముఖ్యంగా, కోస్తా ఆంధ్రప్రదేశ్లో, అందునా, క్రైస్తవ్యం నాటుకొన్న ఒకటి రెండు శతాబ్దాల తర్వాత; అదీకాక, గుడులు గోపురాలు, మిషన్ కాంపౌండులు, బడులు, వైద్యశాలలు వెలసిన పట్టణాల్లో, బస్తీల్లో, పెద్ద పెద్ద గ్రామాల్లో, క్రైస్తవులుగా కేవలం తమ విశ్వాసాన్నిబట్టి, క్రైస్తవ నడవడికనుబట్టి ఎందరు హింసపొందుతున్నారంటారు? అసలు 'హింస' యొక్క 'పంజా'ను చూచామా! అంటే నీతి నిమిత్తంగా హింసింపబడ్డ వారెంతమందిని? అబ్రాహాము నీతిమంతుడు. అలా అనబడటానికి కారణం అతని విశ్వాసం. అంటే, యెహోవా దేవుడే ఏకైక దేవుడనే దృఢ నమ్మకం. నేటి క్రైస్తవుల నీతికూడా అదే అవుతుంది. యేసుక్రీస్తు ఒక్కడే రక్షకుడు అనే నమ్మకం. ఆ నమ్మికను హృదయంలో నమ్మి ఊరు కొనటమే కాకుండా, దాన్ని మన అనుక్షణ జీవితంలో, జీవన విధానంలో మన ప్రవర్తన ద్వారా ప్రకటించటం. యేసు క్రీస్తు ఈ ధన్యతలు చెప్పేనాటికి, బహుశ ఆయన్ను అంగీకరించి వెంబడించిన వారు కొద్దిమందే. అప్పటికి వారికి హింస అనుభవం ఇంకా పూర్తిగా రాలేదు. అయినా, యేసు తన పరలోక రాజ్య ప్రణాళికలో హింసకు గురి అయ్యే అవకాశాన్ని చెపుతున్నాడు. ఈనాటి ఎన్నికల ప్రచారంలో ఏ రాజకీయ నాయకు

డైనా 'మీరు నన్ను వెంబడిస్తే కూడుండదు, గూడుండదు, గుడ్డ వుండదు, పైగా హింసింపబడవచ్చు కూడ!' అని చెప్పి ధరావత్తునైనా నిలుపుకోగలడా! యేసయ్యలో కొట్టవచ్చినట్టు కానవచ్చే ఒకానొక గుణగణం ఉన్నది ఉన్నట్లు విడమర్చి చెప్పటం. ఆయన్ను వెంబడించే వారికి తద్వారా కలుగబోయే కష్టనష్టాలను గురించి చెప్పటంలో నాలుక మడతవేయలేదు. నీళ్ళు నమలలేదు. అబద్ధమసలే ఆడలేదు. మన జీవితాలను పూల పల్లకీలు చేస్తాననలేదుగాని పరలోక స్వాస్థ్యాన్నిస్తా నన్నాడు. యేసు నివశించి వున్నంత కాలం హింస నామ మాత్రంగానే ఉంది. ఆయన శిష్యులు హింసనుండి ఎలాగో ఆయన జీవితకాలంలో తప్పించుకొన్నారు. అప్పుడప్పుడు నాకనిపిస్తుంది మొట్టమొదట హింసపొందిన క్రైస్తవుడు క్రీస్తు కదా అని. అదీ, దారుణమైన సిలువ హింస. ఆ తరువాతనే కదా స్తెఫను యూదుల చేత, ఆ తరువాతనేకదా ఆది క్రైస్తవులు రోమా చక్రవర్తుల ఉక్కు పాదాలక్రింద నలిపివేయబడింది. ఆ అది క్రైస్తవులు క్రీస్తును వెంబడించిన తరువాత వారి జీవన విధానం ప్రతికోణంలో అస్తవ్యస్త మయ్యింది.

1) క్రైస్తవులైనప్పుడు తమ వృత్తి, ఉపాధి, పనిబాటలుఅస్తవ్యస్త మవుతాయి. బేలుదారి ఉన్నాడనుకో, ఆదేమంత చిక్కులు తెచ్చే వృత్తిగా కనుపించదు. అయితే, అతడు ఒక అన్యదేవతకు గుడికట్ట వలసివస్తుంది. దర్జీఉన్నాడనుకో, అన్యమతాధికారుల దుస్తులు కుట్టాల్సిరావచ్చు. అలా, తన వృత్తికి, తన విశ్వాసా లకు సంఘర్షణ కలుగని పని అంటూ ఉండేది. కాదు, తన వృత్తికి, అతడు యేసు యెడల చూపాల్సిన స్వామిభక్తికి సంఘర్షణ వస్తే క్రైస్తవసంఘం అతడు దేనివైపు ఎలా మొగ్గాలో స్పష్టీకరించే ఉంది. అలాంటప్పుడు బ్రతుకుతెరువు ఎలా?

2) క్రైస్తవులైనప్పుడు వారి సాంఘిక జీవితం అస్తవ్యస్త మవుతుంది. అనాది నుండి క్రైస్తవులు అన్యులమధ్య అల్ప సంఖ్యాకులే. మరి, అన్యులకు అడగడుగు పండుగలు, పబ్బాలు, దినాలు, వ్రతాలు ఉన్నాయి. వాటన్నిటిలో దేవతార్పిత ఆహా రాలు తినాలి. మధ్యం సేవించాలి. ప్రసాదం స్వీకరించాలి. ఒక పశువును వధించి విందు చేయాలంటే, నామమాత్రంగా నైనా దాన్ని అన్యదేవత పేరిట వధిస్తారు. అందొక భాగం అన్య దేవత పూజారి భాగమౌతుంది. తక్కిందాన్ని వండి విందు భోజనంలో వడ్డిస్తారు. అనేక సందర్భాల్లో ఆ విందులు అన్యదేవతామందిర ప్రాంగణాల్లోనే జరుగుతాయి. క్రైస్తవులు వాటిలో ఎలా పాల్గొనాలి? అలాంటప్పుడు క్రైస్తవుడైన వాడు తన చుట్టూ ఉండే అన్య జనుల సాంఘిక వ్యవస్థ నుండి (వారు బహిష్కరించినా లేకపోయినా) తన్ను తానే బహిష్కరించు కోవాలిగా! భారతదేశంలో మనకిదేమీ క్రొత్తకాదు.

3) క్రైస్తవుడైనప్పుడు అన్నిటికన్న కష్టతరమయ్యేది తన కుటుంబ జీవితం అస్తవ్యస్తమవటం: అనేక సందర్భాల్లో కుటుంబ సభ్యులందరూ ఒక్కసారి క్రీస్తును వెంబడించనప్పుడు, క్రైస్తవుడైన కుటుంబ సభ్యుని జీవనమెలా సాగాలి? భర్త కాకుండా భార్య, తల్లిదండ్రులు కాకుండా కుమార్తె లేక కుమారులు మారినప్పటి పరిస్థితేమిటి? క్రైస్తవ్యం అనేక సంద ర్భాల్లో శాంతి సమాధానలకు బదులు కల్లోలం, ఖడ్గాన్నే తెచ్చి పెట్టింది. అక్షరార్థంగా భర్తలకంటే, భార్యలకంటే, తల్లికంటే, తండ్రికంటే క్రీస్తునే అగ్రంగా ప్రేమించాల్సిన ఎన్నిక జరగాల్సి వచ్చేది. మరి కొంతకాలానికి ఒక క్రైస్తవుడు మోయాల్సిన శిక్షలు వర్ణనాతీతమయ్యాయి, క్రైస్తవులయిన వారిని సింహాలకు ఎర వేశారు. కంబానికికట్టి తగులబెట్టారు. పోల్చుకుంటే యివి చాల సాధువైన హింసలనిపించేవి. నీరో చక్రవర్తికాలంలో క్రైస్తవుల్ని తారు లేక సీసపురేకుల్లో చుట్టి నిప్పంటించి సజీవ కాగడాలుగా నాటేవారు. సాగదీసి చక్రాల చట్రంమీద హింసించే వారు, దబ్బళాలతో జీరే వారు. కరిగించిన సీసాన్ని వారి మీద పోసేవారు. ఎర్రగా కాలిన యిత్తడి రేకుల్ని వారి సుతిమెత్తని అవయవాల మీద అదిమేవారు. కనుగుడ్డు లోడేవారు. తల మీద నీరు పోస్తూ కాళ్ళూ చేతులు తగుల బెట్టేవారు ఎక్కువ కాలం కాలేటట్టు, వారి శరీర బాగాల్ని కోసి వారి కళ్ళముందే వేయించేవారు. ఇదా ధన్యత! అయినా, యేసును అనుసరించే వారు ఇలాంటి హింసలను భరించాల్సి వచ్చేవి. రోమీయులు క్రైస్తవుల్నింత దారుణంగా హింసించాల్సిన కారణమేమిటి? వారు రోమా శక్తిముందెంత వారని? అయినా, దానికి రెండు కారణాలు చెప్పవచ్చు. (1) ఆ రోజుల్లో క్రైస్తవుల మీద కొన్ని పుకార్లు, అపవాదులుండేవి. వాటిని వ్యాపింప జేయటంలో యూదుల హస్తం ఎంతైనా ఉండేది. (2) ప్రభువు భోజన సంస్కారంలో 'ఇది నా శరీరమ'ని రొట్టెను, 'నా రక్తమ'ని ద్రాక్షా రసాన్ని తీసుకోమని ప్రభువు చెప్పాడుగా. అయితే, క్రైస్తవులు ఒక చిన్నబిడ్డను బలిగా వధించి, దాని మాంసాన్ని, రక్తాన్ని

పుచ్చుకొంటారు కనుక వారు నరమాంస భక్షకులనేదొక అపవాదు. (3) అపొస్తలుల కాలములో ప్రేమ విందులు అనేవి ఉండేవి. వారానికొకసారి, అగపే 'ప్రేమ' అనేమాటకు దుర్భాష్యం చెప్పి ఆ విందుల పేరిట క్రైస్తవ స్త్రీ పురుషులు మధుపాన కామ క్రీడల్లో మునిగి తేలుతారనేది రెండవది.

(4) క్రైస్తవులు మొదటి నుండి రెండవ రాకడ తమతరం లోనే వస్తుందని ఎదురు చూచేవారు. ఆ రాకడ బూరనాదం, మేఘవాహనంలతో పాటు అగ్నితో వస్తుందని కూడ అనేవారు. అందుకని క్రైస్తవులు తగులబెట్టే వారనేది మూడవ అభాండం, వారిని దువ్వబట్టేవారు వారిని రాజకీయ విప్లవకారులని, విప్లవంలో అగ్నితో కాల్చివేస్తారని భాష్యాలు చేసేవారు. (5) అలాంటి అపోహలు, అపార్థాలు క్రైస్తవుల్ని సాంఘిక అశాంతి కారకులుగా చిత్రీకరిస్తుంటే వారిని హింసించటానికి అంతకన్న ముఖ్యకారణం రాజకీయపరమైంది. ఆనాడు రోమా సామ్రాజ్య మేమంటేనాటికీతెలిసినయావత్ప్రపంచం అదేఅనే వారు బ్రిటన్ నుండి యూఫ్రటీస్ నదివరకు, జర్మనీ నుండి ఉత్తరాఫ్రికా వరకు, ఎన్నోరకాల జాతులతో కూడిన ఆ ప్రపంచాన్ని ఒక్క గాటిన నిలబెట్టగలగాలంటే ఏదో ఒక మూలసూత్రం కావాలి. మొదట్లో రోమా దేవతపూజలో ఐక్యత సాధించారు. ఆయా రాష్ట్రాల వారు దానికి నిరభ్యంతరంగా తలొగ్గారు. రోమ్ శాంతి భద్రతల్ని, స్థిరప్రభుత్వాన్ని, క్రమబద్ధమైన పరిపాలనను, న్యాయ వ్యవస్థను ప్రజలకిచ్చింది. వ్యాపార మార్గాలను దోపిడీగాంఢ్ర బీభత్సం నుండి సరాళం చేసింది. సముద్రాలను సముద్రపు దొంగల బారి నుండి సాఫీ చేసింది. పక్షపాతంలేని రోమా న్యాయచట్టం తిరుగుబాటు దారుల్ని, నియంతల్ని రాజ్యం నుండి తరిమి కొట్టింది. కనుక, సమాజ సుభిక్షతలో ప్రాంతీయ భావాలు సమసి పోయాయి. కనుక, రోమాను ఆరాధించటం మరొక మెట్టు పైకెక్కి సామ్రాజ్య మంతటికీ సంకేతంగా రోమా చక్రవర్తి ఆరాధ్య దేవుడయ్యాడు! ఆయనకు దైవాంశాన్ని దైవ బిరుదుల్ని, ఘనత మహిమల్ని క్రమేపీ సంతరించింది. వాస్తవా నికి రోమా విజ్ఞతలో మానవుణ్ణి దైవస్థాయికి హెచ్చించటానికి రోమా ప్రభుత్వం సుముఖత చూపలేదు. జూలియస్ సీజర్ ఆ కారణం గానే వధించబడ్డాడు. అయినా, క్రమేపి, దానంత టదే సీజర్ దేవుడనటం సహజ పరిణామమయ్యింది. కనుక, యూదులు క్రీస్తు తాను రాజునంటున్నాడనే నేరంలోనే సిలువకు అప్పగించారు. ఆ తరువాత క్రైస్తవులు యేసును తప్ప, తుదకు కైసరునైనా, రాజుగా ప్రభువుగా అంగీకరించటం లేదుగనుగ వారు రోమా సామ్రాజ్య దృష్టిలో 'తిరుగుబాటుదారులు, రాజ ద్రోహులనే నెపంతో వారినంత దారుణంగా హింసించారు'. కనుక, హింస ముఖ్యంగా నీతికోసం హింసననుభవించటానికి ఈనాటి మనబోటి క్రైస్తవులు స్వయంకృతాపరాధాలవల్ల కొని తెచ్చుకొనే అపవాదులు, చెప్పుదెబ్బలవల్ల కలిగేది దేవుని నిమిత్తం కలిగి హింసతో పోల్చుకోవటం ఎంత అవివేకం, హాస్యాస్పదం! భూమి బుగ్ర, ఉద్యోగాలు, ప్రమోషన్లు, ట్రైనింగుల్లో సీట్లు, కన్సెషన్లు వస్తాయంటేనే యేసును విడిచిపెట్టే ఈరోజుల్లో నిజంగా నీతికోసం హింసవస్తే తాళుకొనగలమా? అలా తాళుకొని ప్రాణత్యాగమైనా చేయగలిగితే అలాంటివారు పరలోకవాసులౌతారు. ఇక్కడ కిటుకల్లా ఏమంటే అలాంటి వారికి ఎలానూ ఇహలోకంలో లాభం కలుగుతుందని యేసు ప్రభువు మాత్రం ఊరింతలు చెప్పలేదు!

వచ్చేమాసం: **బహుమానం చెప్పబడని ధన్యత**

## బైబిల్ పద వినోదము-1 జవాబులు

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| జ | క | వె | లు | గు | త | ప | మం | పి | రీ | చీ | యూ | వు | త | ప |
| ల | పౌ | ప | పో | తి | హ | వీ | లా | టి | బి | క | ప్ర | యు | గీ | గ |
| ము | ల | వి | శ్రాం | ని | సూ | చ | న | లు | తీ | టి | టీ | వా | హో | లు |
| లు | ము | వి | రా | త్రి | క | సృ | ష్టి | క్ర | మ | ము | సు | వ | సు | అ |
| అ | ల | వి | శా | ల | ము | ఊ | ఈ | వి | త్త | న | ము | జీ | ఆ | ఇ |
| నే | జం | తు | వు | లు | స | హి | ద్దె | కె | లు | ల | లు | ము | త్స్య | మ |
| భూ | మ | ఏ | దె | ను | చ | న | రు | డు | పీ | జీ | గా | ధ | ని | ద్ర |
| ఆ | మి | ట | స | ల | దే | వు | డు | చి | షో | వా | డు | షు | రు | పు |
| జౌ | జ్ఞ | న | క్ష | త్ర | ము | లు | ని | శ్రీ | ను | త్మ | జ్యో | మ | జీ | ది |
| కా | ల | ము | లు | అ | ఆ | సృ | జిం | చు | ట | జ | తు | ద | వ | న |
| డ | ము | తా | పు | రు | గు | లు | లీ | ప | క్షు | లు | లు | ప | వృ | ము |
| బ | శ | య | సే | తి | లు | ది | లు | డా | మ | జీ | తీ | శు | క్ష | ర |
| హ | కా | ర | న | ద్య | ష | న | ము | ఐ | యె | హో | వా | వు | ము | కా |
| గ | ఆ | పో | లి | క | ము | ము | ల | ఆ | వి | రి | ఝ | లు | న | రా |
| డ్డి | ర | చె | ట్లు | బీ | చె | టు | ఫ | స్వ | రూ | ప | ము | వా | అ | ని |

**జవాబులు పంపినవారు :**

1. కె.బెంజిమెన్–విజయవాడ, 2. వి.రత్తమ్మ–హైదరాబాద్ 3. స్వప్నిక–మార్కాపురం, 4. దొర్క–రాజమండ్రి, 5. కె. ప్రభాకర్–వెంకటగిరి 6. ఆనీమేరీ–హైదరాబాద్, 7. భాగ్యమ్మ–చీరాల, 8. యం.రాజు–ఎమ్మిగనూరు, 9. బి.యోహాను–హన్మకొండ, 10. బి. సరోజిని–గుంతకల్లు

# యెహోవా రాఫా

హన్నాకృప పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తునందు మీకందరికి నా ఈ వందనములు.

యెహోవా రాఫా ( నిన్ను స్వస్థపరచును). నేడు ప్రపంచం అంతా ఒకే ఒక్క వ్యాధి గురించే ఆందోళన, భయంతో జీవిస్తున్నారు. ఎప్పుడు ఏ క్షణంలో మరణం తన వాకిట నిలిచి తలుపు తడుతుందో అని ప్రాణాన్ని గుప్పెట్లో పెట్టుకొని, మొహానికి మాస్క్ తగిలించుకుని స్వేచ్ఛగా శ్వాస కూడా తీసుకోలేని పరిస్థితిలో మానవకోటి ఉంది. "నీవు భయపడిన ఐగుప్తు క్షయవ్యాధులన్నిటిని ఆయన నీ మీదికి తెప్పించును, అవి నిన్ను వెంటాడును". "మరియు నీవు నశించు వరకు ఈ ధర్మశాస్త్రగ్రంథములో వ్రాయబడని ప్రతి రోగమును ప్రతి తెగులును ఆయన నీకు కలుగజేయును" (ద్వితీయో. 28:60,61) ఈ లేఖన భాగము గమనించినట్లయితే వ్యాధులు అన్నవి ధర్మశాస్త్రంలో చెప్పబడిన శాపములని సులభంగా గ్రహించగలము. దేవుని ఆజ్ఞలను మీరుట వలన ప్రతిఫలంగా వచ్చిన శిక్షలో భాగంగా భయంకరమైన ప్రతి వ్యాధి, ప్రతి రోగము ఇవ్వబడ్డాయి. అసలు దేవుడే ఉంటే ఇలాంటివన్నీ ఎందుకు జరుగుతున్నాయి అని దేవుణ్ని సందేహిస్తున్నారు. ఇక వారి కుటుంబాలకు తీవ్ర నష్టం వాటిల్లిన వారు కొంత మంది అసలు దేవుడే లేడు అని నిరాశలో జీవిస్తున్నారు. ఇక్కడ దేవుని గురించిన సత్యం ఒకటి తెలుసుకోవాలి. దేవుడు కీడును కలుగజేయునా? ఒకవేళ అదే నిజమైతే దేవునికి సాతానుకు తేడా ఉండదు కదా? దేవుడు కీడును అనుమతి స్తాడు గాని కీడును, రోగమును కలుగ చేయడు. 'కలుగ జేయును' అన్న పదమునకు 'అనుమతించు అన్న పదమునకు చాలా వ్యత్యాసము ఉన్నది. దేవుని ప్రజలు దేవుని ఆజ్ఞలను మీరినప్పుడు వారు ఇక ఎంత మాత్రమును దేవుని భద్రత క్రింద ఉండరు. వారి పాపములు, దోషములే ఆ భయంకరమైన వారి మీదకి తెచ్చును. ధర్మశాస్త్రమును మీరినప్పుడు వచ్చే శాపము క్రింద అనేక వ్యాధుల పేర్లు బైబిలు గ్రంథంలో వ్రాయబడినవి. తెగుళ్ళు, క్షయరోగం, అన్నీ రకాల జ్వరాలు, మంట, మహాతాపము, అన్నిరకాల చర్మవ్యాధులు ఐగుప్తుపుంటి, మూల వ్యాధి, కుష్ఠు, గజ్జి, వెర్రితనము మొదలగునవి. కాని మనము భయపడల్సిన అవసరం లేదు. యేసుక్రీస్తు నిన్న, నేడు, రేపు ఒకటే రీతిగా ఉండును. "కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షా విధి లేదు" "ఆత్మను గూర్చిన వాగ్దానము విశ్వాసము వలన మనకు లభించునట్లు క్రీస్తు మన కోసము శాపమై, మనలను ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి విమో చించెను" (గలతీ. 3:3). నిన్ను విమోచించుటకు యేసయ్య మూల్యం చెల్లించాడు. అనారోగ్యం దేవుని చిత్తమవుట అసంభవం. మనుష్యుల విషయంలో స్వస్థత, ఆరోగ్యం అన్నదే దేవుని చిత్తం. కాబట్టి నీవు భయపడాల్సింది రోగమునకు కాదు దేవునికి. "దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడల ననుసరించి నడుచుచుండ వలెను. 'మానవకోటికి ఇదియే విధి (ప్రసంగి 12:13).

అనారోగ్యము ప్రాణమును కృంగదీసి జీవితంపట్ల నిరాశ నిస్పృహలను కలిగిస్తుంది. అంతేకాదు భవిష్యత్తుపట్ల సరియైన నిరీక్షణ లేకుండా చేయగలదు. దేవుని ప్రజలముగా భావించే క్రైస్తవులు చెరలో, బంధకములతో బ్రతుకుట దేవుని చిత్తము కాదు. "యేసు నానావిధ రోగములచేత పీడించబడిన అనేకు లను. స్వస్థపరచి అనేకమైన దయ్యములను వెళ్లగొట్టెను" (మార్కు 1:34). వ్యాధులతో మరియు సాతాను బంధకాలతో పీడంపబడుతూ నిరాశ నిస్పృహలో మునిగివున్న నీతో దేవుడు చెప్తున్నాడు. "భయపడకుము నేను నీకు సహాయము చేసెదను" (యెషయ 41:13). -విశ్వసించండి మీరు మీ వ్యాధులు, రుగ్మతలు, బలహీనతల నుండి. విడుదల పొందబోవుచున్నారు. "నమ్ముట నీవలననైతే నమ్మువానికి సమస్తమును సాధ్యమేయని చెప్పెను" (మార్కు 9:23). దైవిక స్వస్థత పొందుకొనుటకు మీరు దేవుని వాక్యమును మీ హృదయములో నింపుకోండి. మీకు స్వస్థత, విడుదల మరియు నెమ్మది కలుగును గాక! ఆమేన్!

**-ఇట్లు డా॥ సుష్మ ప్రశాంత్, నెల్లూరు**

# గడ్డిపువ్వువంటి జీవితం

ఈ భూమి మీద దేవుడు మనుష్యులను సృజించినప్పటి నుండి ఈ రోజు వరకు కోటాను కోట్లమంది మనుష్యులు పుట్టారు, చనిపోయారు. వారిలో మహామహులు, ఘనులు, వీరులు, శూరులు, జ్ఞానులుగా పిలువబడినవారు ఉన్నారు. దేవుడు మనిషిని సృజించినప్పుడు మరణమనేదే లేదు. నిత్యము జీవించవలసిన మనిషి తన అవిధేయత వలన పాపము చేసి తన జీవితంలోకి చావుని ఆహ్వానించాడు. ఆజ్ఞ అతిక్రమమే పాపము. పాపము వలన వచ్చు జీతము మరణము. దేవుని ఆజ్ఞ అతిక్రమించడం ద్వారా మనిషి జీవితములోకి మరణము ప్రవేశించింది. ఈ భూమి మీద అత్యధిక సంవత్సరాలు జీవించిన వ్యక్తి మెతూషెల 969 సంవత్సరాలు జీవించాడు. మనుష్యుల పాపము వారి ఆయుష్కాలాన్ని 80 సంవత్సరాలకి కుదించింది. మనుష్యులెవ్వరూ తమ ఆయుష్కాలము గురించిగానీ, తాము ఎంత కాలం బ్రతుకుతామన్న విషయం గురించిగాని ఆలోచించడానికి ఇష్టపడరు. అలా ఆలోచించరు కాబట్టే దేవుడంటే భయం లేకుండా జీవిస్తుంటారు. దావీదు అలా ఆలోచించాడు కాబట్టే *"యెహోవా, నా అంతము ఎట్లుండునది నా దినముల ప్రమాణము ఎంతైనది నాకు తెలుపుము. నా ఆయువు ఎంత అల్పమైనదో నేను తెలిసికొనగోరుచున్నాను. నా దినముల పరిమాణము నీవు బెత్తెడంతగా చేసియున్నావు. నీ సన్నిధిని నా ఆయుష్కాలము లేనట్టేయున్నది"* అని కీర్తనలు 39:4,5లో ప్రార్థన చేశాడు. మనుష్యుల జీవితాలకి ఈ లోకంలో ఎలాంటి హామీ లేదు. ఈ రోజు ఎంతో ఆరోగ్యంగా, చలాకీగా కనిపించే వాళ్ళు రేపటికి బ్రతికి ఉంటారన్న నమ్మకం లేదు. ఈ రాత్రికి చనిపోతామేమో అనుకొని ఎవరూ ప్రశాంతంగా నిద్రపోలేరు. ఉదయాన్నే చేయాల్సిన పనులన్నీ ప్లాన్ చేసుకుని పడుకుంటారు. ప్రాణాలు పోసే డాక్టర్లు కూడా ఒక మనిషి ఎప్పుడు చనిపోతాడో రోజులు, గంటలు, నిమిషాలు, సెకన్లు ఖచ్చితంగా చెప్పలేరు. అయినప్పటికీ మనుష్యులు చాలా ధీమాగా ఉంటారు. చాలాకాలం బ్రతుకుతాము అనుకొని తమ జీవితాలను ప్లాన్ చేసుకుంటారు. రేపటి కోసమే కాకుండా రాబోయే సంవత్సరాల వరకు తమకు కావలసినవి సిద్ధం చేసుకుంటుంటారు. ప్రమాదాల్లోనో, గుండెపోటుతోనో ఆకస్మికంగా చనిపోయే వారిని చూసి కూడా తాను మాత్రం అలా చనిపోను బ్రతికేస్తుంటారు ఎవరో తమ జీవితాలకి హామి ఇచ్చినట్లు. జీవితం గడ్డిపువ్వలాంటిదన్న సత్యాన్ని ఏ మనిషి గుర్తుంచుకోరు. *"ఏలయనగా సర్వశరీరులు గడ్డిని పోలినవారు, వారి అందమంతయు గడ్డిపువ్వువలె ఉన్నది; గడ్డి ఎండును దాని పువ్వును రాలును" (1పేతురు 1:23).* దేవుడు మనుష్యులందరికీ ఒకే ఆయుష్కాలమును ఇచ్చాడు. మనిషికి 70 లేదా 80 సంవత్సరాల ఆయుష్షును ఇచ్చిన దేవునికే తెలుస్తుంది ఎవరు ఎంతకాలం బ్రతుకుతారో. *"నరుల ఆయుష్కాలము పరిమితి కలది, వారి నెలల సంఖ్య నీకు తెలిసేయున్నది మించజాలని వయఃపరిమాణము నీవు వారికి నియమించి యున్నావు" (యోబు 14:5).* అయితే మనుష్యులు తాము కల్పించుకున్న వివిధ తంత్రాల మూలంగా దేవుడు మనుష్యులకు నిర్ణయించిన 80 సంవత్సరాల తమ ఆయుష్కాలమును తామే తగ్గించుకుంటుంటారు. అపొస్తలుడైన పౌలు తన జీవితాన్ని పెంటతో సమానంగా ఎంచుకున్నాడు. మనిషి జీవితం గడ్డితో సమానమని పౌలు గ్రహించబట్టే తన జీవితాన్ని తృణీకరించు కొని 'ఇకను జీవించువాడను నేను కాను' అని అన్నాడు. నేటి కాలంలో దేవుడు మనిషికి నిర్ణయించిన ఆయుష్కాలమైన 70 లేదా 80 సంవత్సరాలు జీవించే వారు చాలా తక్కువమంది ఉంటున్నారు. దేవునికి అవిధే యులై పాపపు జీవితం జీవిస్తున్న అనేకమంది యౌవనస్తులు ప్రమాదాల్లోనో, ఆత్మహత్యలు చేసుకొనో అర్ధాంతరంగా చనిపోవడం చూస్తుంటాము. ఎవ్వరైతే దేవునితో ఉంటారో వాళ్ళ జీవితాలకి దేవుడే హామీ ఇస్తాడు. కాబట్టి దేవుడు మనకు అనుగ్రహించిన ఆయుష్కాలమును దేవునితో ఉండటం ద్వారా పూర్తి చేసుకుందాం. అందుకు నీవు సిద్ధమా?

# మీరు తీర్పు తీర్చవద్దు

"మీరు తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చబడదు. మీరు తీర్పు తీర్పు చొప్పుననే మిమ్మును గూర్చియు తీర్పు తీర్చబడును, మీరు కొలుచు కొలత చొప్పుననే మీకును కొలువబడును" (మత్తయి 7:1,2).

ఈ భూమ్మీద పుట్టిన ఏ మనిషి నీతిమంతుడు కాదు. స్వయంగా యేసుప్రభువే తనను సత్పురుషుడని పిలువవద్దు అని ఒక అధికారితో చెప్పటం లూకా 18:19లో మనం చూడవచ్చు. మానవులను వారి పాపముల నిమిత్తము రక్షించడానికి ఈ భూమి మీద జన్మించిన నీతిమంతుడైన యేసుప్రభువే తాను నీతిమంతుడని అనిపించుకోవడానికి ఇష్టపడనప్పుడు, దేవునికి వ్యతిరేకంగా ఈ లోకానుసారమైన జీవితం జీవిస్తున్న పాపాత్ములమైన మనం నీతిమంతులని ఇతరులకు తీర్పు తీర్చడం మనల్ని మనం మోసపరచుకోవడమే అవుతుంది. *"కాబట్టి తీర్పు తీర్చు మనుష్యుడా, నీవెవడవైనను సరే నిరుత్తరుడవై యున్నావు. దేని విషయములో ఎదుటి వానికి తీర్పు తీర్చుచున్నావో దాని విషయములో నీవే నేరస్థుడవని తీర్పు తీర్చుకొనుచున్నావు; ఏలయనగా తీర్పు తీర్చు నీవును అట్టి కార్యములనే చేయుచున్నావు కావా?" (రోమా 2:1).*

మనం ఏ పాపాలైతే చేస్తున్నామో ఆ పాపముల విషయమై ఎదుటి వారికి తీర్పు తీర్చే అధికారం మనకు ఉండదు. దేవుని కుమారుడైన యేసుప్రభువే తనను సత్పురుషుడుగా పిలిపించు కోవడానికి ఇష్టపడనప్పుడు మరి ఈ ప్రపంచంలో ఎవరిని మనం మంచివాడని ఒప్పుకోవాలి. ఎవరైనా ఒక వ్యక్తి మంచివాడుగా జీవిస్తున్నాడంటే అతను చేసే వ్యాపారం అభివృద్ధి చెందటానికో, లేక చేసే ఉద్యోగంలో పదోన్నతి కోసమో, లేకపోతే ఇతరుల ముందు నీతిమంతునిగా పేరు తెచ్చుకోవడం కోసమో, హృదయంలో ఉన్న తన చెడుతనాన్ని కనపరచుకోడు. అంతే తప్ప ఏ వ్యక్తికైనా చెడ్డ తలంపులు రాకుండా నూరుశాతం మంచి తలంపులతోనే ఉండలేరు. మరి అలాంటప్పుడు ఇతరులను చెడ్డవారు అని తీర్పు తీర్చే అధికారం ఏ మనిషికి లేదు. ఎందుకంటే ఒక వ్యక్తి హృదయంలోని ఆలోచనలను ఇంకొక వ్యక్తి పూర్తిగా కనిపెట్టలేడు. ఒక వ్యక్తి అందరి దృష్టికి మంచిగా కనబడినా హృదయంలో చెడు ఆలోచనలు ఉండవచ్చు, చెడ్డగా కనబడినా హృదయంలో మంచి ఆలోచనలు ఉండవచ్చు. ఒకప్పుడు మంచిగా కనబడిన వ్యక్తి తరువాత చెడ్డవాడుగా కనిపించవచ్చు, లేదా ఒకప్పుడు చెడ్డగా కనబడిన వ్యక్తి తరువాత మంచి వాడుగా కనబడవచ్చు. అవసరాన్నిబట్టి, సమయాన్నిబట్టి సంధర్భాన్నిబట్టి, పరిస్థితులనుబట్టి మనుష్యులు మారి పోతుంటారు.

ఎవరి హృదయంలో ఏముందో హృదయాలను పరిశీలించే దేవునికి మాత్రమే తెలుస్తుంది. కాబట్టి మనం ఒక వ్యక్తి మంచివాడనో చెడ్డవాడనో తీర్పు చెప్పకూడదు. *"సమయము రాకమునుపు, అనగా ప్రభువు వచ్చు వరకు, దేనిని గూర్చియు తీర్పు తీర్చకుడి. ఆయన అంధకారమందలి రహస్యములను వెలుగులోనికి తెచ్చి హృదయములలోని ఆలోచనలను బయలుపరచునప్పుడు, ప్రతి వానికిని తగిన మెప్పు దేవుని వలన కలుగును" (1కొరింథీ. 4:5).* దేవుని యందు భయ భక్తులు కలిగి మనల్ని మనం తగ్గించుకో గలిగితే ఎదుటి వారికి తీర్పు తీర్చ సాహసించము. ఇతరులకు తీర్పు తీర్చడానికి మన జ్ఞానము సరిపోదు. మన ఆలోచనలనుబట్టి, అభిప్రాయాలనుబట్టి ఎదుటివారి గురించి త్వరగా ఒక అభిప్రాయానికి రాకూడదు. ఈ భూమి మీద ఒక్కరు కూడా నీతిగా జీవించేవారు లేరని బైబిలు చెప్తుంది. *"నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు. గ్రహించువాడెవడును లేడు, దేవుని వెదకు వాడెవడును లేడు" (రోమా 3:11).* కాబట్టి ఎదుటివారికి ఏ తీర్పు తీరుస్తామో మనకి అలాంటి తీర్పు తీర్చబడుతుంది. మనం ఏ కొలతతో కొలుస్తామో అలాంటి కొలతతోనే న్యాయాధిపతియైన దేవుడు మనకు ప్రతిఫలం ఇస్తాడు. దేవుడు మిమ్మును దీవించును గాక!

స్త్రీల విభాగం

# నా కుటుంబము

భార్య, భర్త, పిల్లలు కలిసి ఒకే చోట ఉంటే దానిని కుటుంబము అంటారు. పిల్లలు ఉన్నా లేకపోయినా భార్యా భర్తలు కలిసి జీవిస్తున్నా కుటుంబమనే అంటారు. కుటుంబ వ్యవస్థ అనేది దేవుని ప్రణాళికలో భాగమే. కుటుంబ వ్యవస్థలో స్త్రీ ప్రధాన భూమిక పోషిస్తుంది.

ఆదాము కొరకై సర్వసృష్టిని చేసిన దేవుడు స్త్రీని నిర్మించి వారిద్దరిని కలిపి ఆశీర్వదించిన తర్వాతనే విశ్రమించాడు. సృష్టిలో ప్రతిజీవి మగ ఆడగా వాటి పిల్లలుగా జీవించినప్పటికి మానవులు మాత్రమే సుదీర్ఘ కుటుంబ జీవితము కలిగియున్నారు. పిల్లలు పెరిగి వివాహితు లయ్యేంత వరకు ఒకే కుటుంబముగా కలిసి ఒకేగూటిలో కలిసి నివశించటం దేవుడు మానవులకిచ్చిన విధి. సృష్టికర్త ఈలోక రక్షకునిగా మానవునిగా జీవించిన జీవితంలో ముప్పై సంవత్సరాల వయస్సు వచ్చేంత వరకు దేవుడు నిర్ణయించిన కుటుంబ సూత్రాన్ని పాటించాడు.

సమాజంలో ఒక మనిషికి మరొక మనిషికిగల సంబంధం చట్ట సంబంధమైనది. పిల్లలు పెద్దయి సమాజ పాలకులుగా ఎదగటానికి కుటుంబమే ఒక నిఘంటువు గాను, పాఠశాలగాను పనిచేస్తుంది. ఇంత వరకు మానవజాతిలో లోక కంఠకులైనను లోకోద్దారకులైనను తమ కుటుంబముల వలననే తయారయ్యారు. చెడ్డ తల్లిదండ్రులు మంచి పౌరులను రూపొందించలేరు. అలాగే మంచి తల్లిదండ్రులు చెడ్డ పౌరులను తయారుచెయ్యరు.

నిజంగా తల్లిదండ్రులు తమ బిడ్డలను ప్రేమిస్తే వారి ముందు తమ జీవితాన్ని ఆదర్శప్రాయంగా జీవించాలి. చెరసాల నాయకుడు పౌలుగారితో "రక్షణ పొందుటకు నేనేమి చెయ్యవలెను" అంటే, "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ ఇంటివారును రక్షణపొందుదురు" అన్నాడు. అంటే చెడ్డ పిల్లలు కూడ తల్లిదండ్రుల వలన రక్షించబడతారని కాదు కాని నీవు యేసుతో జీవిస్తుంటే నీ బిడ్డలు దేవుని నుండి తప్పించు కోలేరని! అందుకే వివాహమయ్యే వరకు ప్రతి వ్యక్తి కుటుంబం లోనే యేసుతో నడవటం ఎలాగో నేర్చుకోగలరు.

చిన్నతనంలో మద్రాసులో ఒక యవ్వనుడైన డాక్టరు ఇద్దరు చిన్నపిల్లలున్న కుటుంబం నాకు తెలుసు. కుటుంబ సభ్యులు రోజుకు ఒక్కసారి కూడ ఒకరినొకరు చూసుకోలేని పరిస్థితిని గమనించాను. చదువుకోసం రెసిడెన్షియల్లో పిల్లలను చేర్చటము, ఉద్యోగరీత్యా తల్లిదండ్రులు చీకటితో ఇల్లు వదలటం, పిల్లలు ట్యూషన్ నుండి చాలా పొద్దుపోయిన తర్వాత ఇంటికి వచ్చి నిద్రపోయిన తర్వాత తల్లిదండ్రులు ఇల్లు చేరటం చూశాను.

జీవితం అంటే భారమైన భవిష్యత్ విషయమై భయపడేది కాదు. ద్వితీయోపదేశ కాండము 6 ప్రకారం ధర్మశాస్త్రాన్ని (బైబిలు) నీవు (తండ్రి) నీ కుమారులకు దేవుని ఆజ్ఞలను అభ్యసింప చేయాలి. రిట్రీటులకు పంపి కాదు, యూత్ మీటింగులకు పంపటం కాదు. వాటికి తప్పక పంపాలి, అవన్నీ ఉన్నా తల్లిదండ్రి నోట నుండి ఖచ్చితంగా దేవుని వాక్యము పిల్లలకు బోధించబడాలి. అలా బోధించ బడాలంటే నీ ఇంట కూర్చుండునప్పుడు, త్రోవను నడుచు నప్పుడు, పండుకొనునప్పుడును, లేచునప్పుడును వాటిని గూర్చి మాటలాడవలెను. అంటే ఎటువంటి పరిస్థితులలోను బిడ్డలు తల్లిదండ్రులకు ఏ జాములోనైనా దూరం కాకూడదు. వారు చదువుల కోసం దూరమైనా అది తండ్రి బాధ్యత. మనకు అప్పగించిన తలాంతులు విషయం అజాగ్రత్తగా ఉంటే, వెలుపలి చీకటిలోనికి త్రోసివేయబడితే బిడ్డలు అనబడే తలాంతులను దేవుని వలన అనుగ్రహింపబడిన వాటి విషయములోను అంతే.

ఒక కుటుంబములో భర్త దేవునికి దూరమైతే దేవుడు అతని రక్షణ విషయం భార్యని అడుగుతాడు. నీ భర్త రక్షణ కొరకు నీవెన్నిసార్లు ప్రార్ధించావు? బిడ్డల రక్షణ కొరకు

ఒకరోజులో నీవెన్నిసార్లు ప్రార్థించావు? వారికి ఏమి బోధించావు? అని.

మనము ఈ లోకములో ఒంటరి యాత్రికులము కాదు. కుటుంబాలతో యాత్రికులమని గుర్తు పెట్టుకోవాలి. మరియమ్మ యోసేపు తమ యెరూషలేము పస్కా యాత్రలో కుటుంబంలోని పెద్ద కుమారుని మరచిపోయారు. ఆ సమయంలో వారికి యేసు కాక ఇంకా కనీసం నలుగురు పిల్లలైనా ఉన్నారు.

ఒక్కడ్ని మరచిపోయి వదలి ఒకరోజు ప్రయాణం చేసినందుకు మూడురోజుల యాత్ర ఎక్కువ అయింది. కుటుంబమంతా రక్షణలో లేకపోతే ఆ కొరవ కుటుంబ మంతటి మీద పడుతుంది. మన హృదయంలో మన కుటుంబ ఆధ్యాత్మిక స్థితి ఎలా ఉందో మనకు తెలుసు. కనుక తెలిసి కూడ మనం కుటుంబసభ్యులలో ఏ ఒక్కరి విషయంలో నిర్లక్ష్యం చేయరాదు.

పాత నిబంధనలో ఉన్న కుటుంబ గాథలన్నీ మనకు "తస్మాత్ జాగ్రత్త!" అని చెప్తున్నాయి. యెహోషువ ఒక జనాంగమును మొత్తం నడిపించిన బాధ్యతలు గలవాడైనను తన కుటుంబమంతటిని దేవునిలో నడిపించుటలో ఎక్కువ శ్రద్ధ తీసుకొనినందున ఇశ్రాయేలీయులతో "మీరెవని సేవింప కోరుకొనినను నేనును నాయింటి వారును యెహోవాను సేవించెదము" అన్నాడు.

ఈ మాట మనలో ఎవరైనా అనగలిగితే దీవించ బడినవారే!. దీవెనలో ఉన్న కుటుంబము కలిగినవారే! మానవ సృష్టిలో దేవుడు కుటుంబానికి ప్రత్యేకస్థానం కల్పించాడు. అసలు ఆయన ఈలోకంలో నేరుగా మానవుని గానే అవతరించి, సిలువ మరణం పొంది మనకు పాప క్షమాపణ కల్పించ వచ్చును లేక మరియమ్మకు యోసేపుతో కుటుంబం ఏర్పరచకుండానే కన్యకకు జన్మించ వచ్చును. తర్వాత మరియమ్మను యోసేపును కుటుంబ జీవితంలో వారిని ఒకటిగా చేయవచ్చును.

## చందాదారుల వివరములు

| | | |
|---|---|---|
| డా॥ బి. ప్రజ్వలిత్ రూబేన్, హన్మకొండ | (12-10-24) | 5000 |
| రెవ.డా॥ వి. విజయకుమార్, బొబ్బిలి | (15-01-24) | 5000 |
| మేరిసలోమి, సిరివెళ్ళ, కర్నూలుజిల్లా | (29-11-22) | 5000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (21-06-24) | 5000 |
| డా॥ క్రిస్టియన్ సిరప్ప, అనంతపూర్ | (06-07-24) | 3000 |
| యు. అనిత, సిరివెళ్ళ | (06-12-24) | 3000 |
| వై. సంధ్యారాణి, ఒంగోలు | (04-01-25) | 2000 |
| పి.వి.కెరోలిన్, గుంటూరు | (11-12-24) | 2000 |
| డా॥ సిహెచ్‌కె. సుష్మప్రశాంత్, నెల్లూరు | (22-01-24) | 1500 |
| జయ, గుంటూరు | (6-3-24) | 1500 |
| జి.మాణిక్యమ్మ అనంతపురం | (25-3-24) | 1000 |
| గంధం డేవిడ్ నీలకాంత్ (నెల్లూరు) | | 1000 |
| కె. రజిని, నరసరావుపేట | | 1000 |
| శ్రీమతి రూతు హోసన్న, కావలి | (09-11-24) | 1000 |
| కె. ప్రకాశరావు, నరసరావుపేట | (14-01-25) | 500 |
| బి. నెహెమ్యా, చిన్నగంజాం | (25-12-24) | 500 |
| కె. కమల్, మంచిర్యాల, తెలంగాణ | (14-10-24) | 500 |
| యం. విల్సన్, నెల్లూరు | (14-09-24) | 500 |
| కె. ఆదిలక్ష్మి, డిస్ట్రిక్ట్ లైబ్రరి, ఒంగోలు | (24-09-24) | 500 |
| కె. ఐజక్‌సుకుమార్, ఒంగోలు | (14-8-24) | 500 |
| ఆర్. దేవికుమారి, పర్చూరు | (20-5-24) | 500 |
| జి. జార్జిథామస్, దుగ్గిరాల | (14-02-24) | 500 |
| డి. శ్యామ్‌సిన్హా, బాపట్ల | (13-12-23) | 500 |
| బి. పరంజ్యోతి, హైదరాబాద్ | (11-12-23) | 500 |
| మారనాత బైబిల్ సెమినరీ, విజయవాడ | (24-11-23) | 500 |
| కె. నైటింగేల్, నెల్లూరు | (11-11-23) | 500 |
| శాంతాగ్రేస్, మచిలీపట్నం | (6-1-23) | 500 |
| వి. కస్తూరి, భీమవరం | | 500 |
| పి.వి.రెడ్డి, ఒంగోలు | | 500 |
| యస్. గోపి, పార్వతిపురం | (17-12-24) | 350 |
| బి. రవికుమార్, హైదరాబాద్ | 20-11-24 | 350 |
| బి. జయరావు, బుచ్చిరెడ్డిపాలెం | (6-11-24) | 500 |
| కె. రాబర్ట్ ప్రభాకర్, ఉదయగిరి | (3-10-24) | 350 |
| వై. జోసఫ్, భీమవరం | (4-10-24) | 350 |
| జి. క్యాథరిన్, ఒంగోలు | (8-10-24) | 350 |
| వి. రత్నమ్మ, హైదరాబాద్ | (17-10-24) | 350 |
| టి. క్రిస్టియానమ్మ, నందికొట్కూరు | (12-9-24) | 350 |
| కె. ఉదయకుమారి, కాకుమాను | (2-8-24) | 350 |
| జె. రాజేష్, ఒంగోలు | (6-7-24) | 350 |
| సి.హెచ్.స్వయంప్రభ, చిలకలూరిపేట | (18-3-24) | 350 |
| టి.యం. భగవాన్‌దాస్, కదిరి | (7-3-24) | 350 |
| కె. విజయకుమార్, ఒంగోలు | (1-3-24) | 350 |
| పి. దేవదానం, గుంటూరు | (24-2-24) | 300 |
| కె. రాయప్ప, పెదవడ్లమూడి | (5-8-23) | 350 |
| జి. కళావతి, ఒంగోలు | | 350 |
| కె. కల్పన, గోవా | | 350 |
| జి. వెంకటేశ్వర్లు, కొత్తపల్లి | | 350 |
| కె. రాజేష్, రాజమండ్రి | | 350 |

**చిన్నపిల్లల పేజి**

# జాషువా

పిల్లలూ, మీరంతా స్కూల్‌కి వెళ్తూ పాఠాలతో, హోమ్ వర్క్‌తో, ఆటలతో చాలా బిజీగా ఉన్నారు కదూ! మరి ప్రతి రోజూ బైబిల్ చదువుతున్నారా? ప్రార్థన చేసుకుంటున్నారా? మనం ఎంత బిజీగా ఉన్నా కూడా ప్రతిరోజూ బైబిల్ చదవటం, ప్రార్థించటం మానకూడదు. దానియేలులా కష్టకాలంలో కూడా ప్రార్థించటం మానకూడదు. మీరు ఒక్కసారన్నా బైబిలు పూర్తిగా చదివారా? మేము చిన్నపిల్లలము కదా అప్పుడే ఎలా చదువుతాము అనుకుంటున్నారా? చిన్నపిల్లలు చాలా గొప్ప కార్యాలు చేసిన సందర్భాలు మనం టీ.వి.లో, న్యూస్‌పేపర్లో చూస్తున్నాము. అలాగే జాషువా అనే పిల్లవాడు దేవుని కోసం ఏం చేశాడో మనం ఈ నెల కథలో తెలుసుకుందా. మరి మనం కథలోకి వెళ్దామా?

ఇంగ్లాండ్ దేశంలోని ఒక పట్టణంలో జాషువా అనే 13 సంవత్సరాల అబ్బాయి ఉండేవాడు. ఆ అబ్బాయి 8వ తరగతి చదువుతుండేవాడు. ఆ అబ్బాయి తల్లిదండ్రులు చిన్నతనంలోనే ఒక ప్రమాదంలో చనిపోవటం వలన వాళ్ళ చిన్నాన్న వాళ్ళింట్లో పెరిగాడు. వాళ్ళు చాలా పేదవాళ్ళు. అయినప్పటికీ వాళ్ళు జాషువాకి మేడగదిలో ఒక రూములో బస ఏర్పాటు చేసి ఎంతో ప్రేమగా చూసుకొనేవాళ్ళు. జాషువా దేవునియందు భయభక్తులతో ఉండేవాడు. ప్రతిరోజూ బైబిల్ చదవటం, ప్రార్థన చేసుకోవడం మర్చి పోయేవాడు కాదు. తను పెద్దయ్యాక దేవుని పని చెయ్యాలని ఎంతో ఆశ కలిగి ఉండేవాడు. తన తల్లిదండ్రులు చని పోయారని బాధపడినప్పటికీ వాళ్ళు దేవుని దగ్గర ఉన్నారు కదా అని సంతోషించేవాడు.

ఒకరోజు జాషువా, వాళ్ళ చిన్నాన్న వాళ్ళతో కలిసి కారులో పిక్నిక్‌కి వెళ్తుండగా దురదృష్టవశాత్తు కారు ప్రమాదానికిలోనై తన చిన్నాన్న కుటుంబం మొత్తం చనిపోతారు. జాషువాకి మాత్రం వెన్నెముకకి బలమైన దెబ్బ తగలటంతో లేచి నడవలేని పరిస్థితి ఏర్పడుతుంది. తల్లిదండ్రులు లేని జాషువా, ఇప్పుడు చిన్నాన్న వాళ్ళను పోగొట్టుకొని, తను లేచి తిరగలేని పరిస్థితులు రావటం జాషువాను చాలా కృంగదీసింది. అయినప్పటికీ జాషువా దేవున్ని ఎప్పుడూ నిందించలేదు. దేవా, నేను ఒక్కడినే ఇలాంటి పరిస్థితుల్లో బ్రతికి మాత్రం ఏం చేస్తాను. నన్ను కూడా తీసుకుపో అని ప్రార్థించేవాడు. ప్రభువా, నేను పెద్దయ్యాక నీ పని చెయ్యాలని ఎంతో ఆశ కలిగి యున్నాను కదా! మరి ఇలాంటి కదలలేని పరిస్థితుల్లో నీ పని ఎలా చెయ్యగలను? అని ఎంతో బాధపడేవాడు. అయితే వాళ్ళింట్లో ఉండే పనిమనిషి జాషువాకి ధైర్యం చెప్తూ ప్రేమగా చూసుకొనేది.

జాషువా కిటికీ ప్రక్కనే మంచం మీద పడుకొని కిటికీలో నుండి బయటకు చూస్తూ రోడ్డు మీద వచ్చే పోయే వాళ్ళని గమనిస్తూ ఉండేవాడు. కొంతమంది ముఖాలు ఎంతో బాధతో కష్టంలో ఉన్నట్లు గమనించే వాడు. వాళ్ళకి దేవుని వాక్యం తెలిస్తే ఎంతో సంతోషంగా ఉండేవాళ్ళు కదా అనుకునేవాడు. కానీ వాళ్ళకి ఎవరు చెప్తారు? అనుకున్నాడు. అలా ఆలోచిస్తూ ఉండగా జాషువాకి వెంటనే ఒక ఆలోచన తట్టింది. వెంటనే పనిమనిషిని పిలిచి ఒక నోట్‌బుక్, పెన్ను తెప్పించుకున్నాడు. నోట్‌బుక్‌లో పేజీలని చిన్న చిన్న ముక్కలుగా చింపి, వాటి మీద దేవుని వాక్యాలు వ్రాసి వాటిని మడతపెట్టి ఒక్కొక్కటిగా కిటికీలో నుండి క్రిందకి వేసేవాడు. ఎవరి మీదైనా ఆ చీటి పడినప్పుడు వాళ్ళు తీసుకొని చదువుకుంటారు కదా అని. దేవుడు తనకి ఇచ్చిన ఆలోచనకై దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాడు. అలా ప్రతిరోజూ కాగితాల మీద దేవుని వాక్యం రాస్తూ కిటికీలో నుండి క్రిందకి వేస్తూ ఉండేవాడు.

ఆ పట్టణంలోనే బిల్ అనే పెద్ద కోటీశ్వరుడు ఉండేవాడు. అతనికి ఎన్నో వ్యాపారాలు, పెద్ద పెద్ద భవంతులు, కార్లు, ఎంతోమంది పనివాళ్ళు ఉండేవారు. అయినా అతనికి ఎప్పుడూ మనశ్శాంతి ఉండేది కాదు. అనేక సమస్యలతో సతమతమవుతూ ఉండేవాడు. ఒకరోజు బిల్ కారు నడుపు కుంటూ ఆఫీసుకు వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు బైక్

నడుపుకుంటూ వచ్చి బిల్ కారుని గుద్దటంతో ఆ బైక్ మీద ఉన్న ఇద్దరు వ్యక్తులు అక్కడిక్కడే చనిపోతారు. పోలీసులు బిల్‌ని అరెస్ట్ చేసి, బెయిల్ మీద విడుదల చేస్తారు. బిల్‌కి శిక్ష పడుతుందని అందరూ అనుకుంటుంటారు. బిల్‌కి ఆ రాత్రి నిద్రపట్టదు. ఉదయాన్నే లేచి ఎంతో బాధపడుతూ తనను ఎవరు కాపాడగలరు అనుకుంటా వాకింగ్ చేసుకుంటూ జాషువా ఉండే మేడ ప్రక్కగా వెళ్తుండగా, సరిగ్గా జాషువా ఉన్న కిటికి దగ్గరకు వచ్చినప్పుడు పైనుండి ఒక చీటి బిల్ మీద పడుతుంది. బిల్ ఆ చీటి ఏమిటో అని తీసి చదవగా "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటి వారును రక్షింపబడుదురు" అన్న వాక్యం కనిపిస్తుంది. వెంటనే బిల్‌కి కొండంత ధైర్యం వస్తుంది. దేవుడు తనకు తోడు ఉన్నట్లు ఆ చీటి ద్వారా తెలియజేశాడని అర్థం చేసుకొని ఆ చీటి ఎక్కడ నుండి పడిందో చూసి, ఆ మేడ గదిలోకి వెళ్తాడు. జాషువా చీటీల మీద వాక్యాలు వ్రాస్తూ కనిపిస్తాడు. ఆ చీటి చూపించి "బాబు, నీవేనా ఈ చీటి కిటికీలో నుండి క్రిందికి వేసింది" అని అడుగుతాడు. "అవునండీ" అని సమాధానం చెప్తాడు జాషువా. అప్పుడు బిల్ తన పరిస్థితి అంతా చెప్పి, ఆ చీటి వలన తను ఎంత ఆదరణ పొందాడో చెప్పాడు. ఇద్దరూ సంతోషిస్తాడు.

జాషువా పరిస్థితి చూసిన బిల్, "జాషువా నీవు నాతో కూడా మా యింటికి రా బాబూ, నేను నిన్ను పెంచుకుంటాను" అని చెప్తాడు. అయితే జాషువా రానని చెప్తాడు. "ఎందుకు బాబూ, ఇక్కడ ఒంటరిగా ఉండటం, నాతో వస్తే, నా ఆస్తి మొత్తానికి నిన్ను వారసుడిని చేస్తాను. నీకు వైద్యం చేపించి మామూలు మనిషిని చేయిస్తాను, నీకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటాను" అని బతిమాలుతాడు. "నేను రాలేనండీ" అని జవాబిస్తాడు జాషువా. "ఎందుకు బాబూ, నేను చెప్పే మాటల మీద నీకు నమ్మకం లేదా? కావాలంటే ఇప్పుడే నా ఆస్తి మొత్తానికి నిన్ను వారసుడిని చేస్తూ డాక్యుమెంట్స్ రాపిస్తాను" అని చెప్తాడు. అప్పుడు జాషువా "అందుకు కాదండీ, నాకు దేవుని పని చెయ్యాలని చాలా యిష్టం, ఇప్పటి వరకు చెయ్యలేక పోయాను. కానీ, ఇప్పుడు నేను దేవుని పని చేసే అవకాశం వచ్చింది. దీనిని నేను వదులుకోలేను. ఇప్పుడు మీరు నాకు వైద్యం చేయించి నన్ను మామూలు మనిషిని చేసి, మీ ఆస్తంతా నాకు రాసిస్తే నేను దేవుని పని చెయ్యలేనేమో. మీలాగా ఎంతో మంది దేవుని గురించి తెలుసుకొని వాళ్ళ జీవితాలు మార్చుకోవాలి. అందుకే నేను రాలేను" అని చెప్పాడు. "సరే బాబూ, నీ యిష్టం, కానీ నీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నాకు కబురు చెయ్యి" అని చెప్పి బాధపడుతూ వెళ్ళిపోతాడు బిల్.

చూశారా పిల్లలూ, జాషువా దేవుని పని కోసం తనకు వచ్చిన అవకాశాన్ని కూడా వదులుకున్నాడు. మరి మీరు దేవునికోసం ఏం చెయ్యాలనుకుంటున్నారు. కనీసం బైబిల్ పూర్తిగా చదివి దేవుని సంతోషపెట్టగలరా? ఎలాగైనా సరే బైబిలు పూర్తిగా చదవాలి అన్న పట్టుదలతో బైబిలు చదవటం ప్రారంభిస్తే దేవుడు తప్పక సహాయం చేస్తాడు. ప్రతిరోజూ ఐదు అధ్యాయాలు చదివితే ఒక సంవత్సరంలోపే బైబిలు పూర్తి చేయ్యొచ్చు. అప్పుడు దేవుడు మీ విషయమై చాలా సంతోషిస్తాడు. మీరు చేయవలసిందల్లా ప్రతిరోజూ అరగంట సమయం బైబిలు చదవటానికి కేటాయించాలి అంతే. ఇదేమన్నా కష్టమైన పని అనుకుంటున్నారా? దేవుడు మీకు ఆరోగ్యం, తెలివితేటలు, మంచి చదువు ఇచ్చినందుకు కృతజ్ఞతగా బైబిలు పూర్తిగా చదవటానికి ప్రారంభించండి. దేవుడు మిమ్మును ఆశీర్వదించునుగాక! వచ్చే నెలలో మరో మంచి కథ చెప్పుకుందాం!

## గమనిక

**దయచేసి పత్రిక కొరకు మీరు పంపించే చందా మనియార్డర్ ద్వారా పంపదలుచుకుంటే ఈ క్రింద అడ్రసుకు పంపగలరు.**

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర,**
**ఎడిటర్, హన్నాకృప ఆధ్యాత్మిక మాసపత్రిక**
**6వ లైను, క్లాపేట, ఒంగోలు-523001**
**ప్రకాశం జిల్లా, ఫోన్: 9440217726**

# భైబిల్ పద వినోదం - 02

## ఆదాము - హవ్వ

ఈ క్రింది పదాలను ప్రక్కనున్న అక్షరాలలో వెదకండి. పదాలు అడ్డంగా, నిలువుగా, క్రాస్‌గా ఉండవచ్చు, కానీ పదాలు ఒకదాని మీదగా ఇంకొకటి గుర్తించకూడదు. గుర్తించిన క్రింది పదమును (✓) టిక్ పెట్టండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| వి | క | న్ను | లు | దే | యు | వు | కె | డు | సా | ర | ము | స | అ | హ |
| వే | జ | అ | భా | ర్య | అ | క్తి | రూ | అ | వై | ర | ము | ట | త | వ్వ |
| క | అ | స్వ | ర | ము | అం | అ | బు | తె | హె | దే | వ | త | లు | వ |
| ము | మి | స | చా | వు | జూ | క | లు | ర | చ్చిం | సం | తా | న | ము | అ |
| అ | క్కి | మై | చు | అ | ర | ము | అ | వ | చు | అ | ఖ | డ్గ | జ్వా | ల |
| మ | లి | అ | కు | మో | పు | దా | అం | బ | ట | ప్ర | యా | స | ము | అ |
| ర | మ్య | ము | ప్రా | స | చె | ఆ | ద | డు | భ | చ | ల్ల | పూ | ట | మం |
| స | తి | ను | ట | ము | ట్టు | అ | ము | ట | ర్త | లు | ప | అ | వాం | చి |
| అ | ల | ముం | గ | అ | గ | చ్చ | పొ | ద | లు | యి | మ | ట | అ | ఛ |
| క | అ | డ్ల | ర్భ | జ | ఆ | జ్ఞ | పా | ప | ము | క్కా | అ | అ | పం | అ |
| చ్చ | మ | తు | వే | కో | ప | ము | అ | ని | వి | చొ | దా | గు | ట | ట |
| డ | న | ప్ప | ద | స | అ | లు | తె | రం | ను | పు | అ | త | అ | ము |
| ము | సి | లు | న | ము | అ | కు | లి | త | ట | ర్మ | ట | మ | అ | ర్ప |
| లు | అ | గ్గు | అ | ప | తో | ఆ | వి | ర | అ | చ | మ | డి | న్ను | స |
| ది | గం | బ | రి | శా | అ | ట | అ | ము | అ | అ | చె | మె | అ | మ |

పేరు..................గ్రామము..................

అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు..................

**'బైబిలు పద వినోదము-02'** పూర్తి చేసిన తర్వాత ఈ పేజీని ఫోటో తీసి అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు వ్రాసి 9440217726 నంబరుకి వాట్సాప్ ద్వారా పంపగలరు లేదా ఈ పేజీని జెరాక్స్ తీసి మా అడ్రసుకు పంపగలరు. సీరియల్ నంబరు వేయకుండా పంపిస్తే, వారి పేరు ప్రచురింపబడదు.

| | | | | |
|---|---|---|---|---|
| ఆదాము | హవ్వ ✓ | సర్పము | యుక్తి | కోపము |
| వివేకము | అందము | రమ్యము | తెరవబడుట | స్వరము |
| దాగుట | దిగంబరి | మోసము | మన్ను | ఆజ్ఞ |
| వైరము | ప్రయాసము | గర్భవేదన | వాంఛ | శాపము చెమట |
| గచ్చపొదలు | ముండ్లతుప్పలు | పంట | భర్త | నిరంతరము |
| కెరూబులు | ఖడ్గజ్వాల | చావు | భార్య | హెచ్చించుట |
| సిగ్గు ✓ | చర్మపుచొక్కాయిలు | ఆకులు | పాపము ✓ | కచ్చడములు |
| ప్రాకుచు | చల్లపూట | తోట | దేవతలు | వినుట |
| మిక్కిలి | సంతానము | తెలివి | మంచి | అంజూరపుచెట్టు |
| తినుట | మడిమె | కన్నులు | సారము | |